సంపుటం 13 సంచిక 87 101229 రిజిస్టరు నెం. 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

1—4—1960 హైదరాబాదు శుక్రవారం సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

101229

దక్షిణాఫ్రికాలో ఉద్రిక్త పరిస్థితి

కేప్ టౌన్, మార్చి 31. దక్షిణాఫ్రికాలోని రాజకీయపార్టీల్ని నిషేధించడానికి గవర్నర్-జనరల్‌కు అధికారమిచ్చే బిల్లుపై పార్లమెంటుచర్చ జరుపుతుండగా 8,000 మంది సైనిక, నౌకాదళ సిబ్బంది లాంగా, న్యాంగా ప్రాంతాలలో కావలాఉన్నారు. అత్యవసర పరిస్థితి అమలు సందర్భంగా నేడు మరో 84 గురు అరెస్టయినారు. పరిస్థితి ఉద్రిక్తంగాఉంది.

ఆస్ట్రేలియాపార్లమెంటు ఆఫ్రికా సంఘటనలకు విచారాన్ని ప్రకటించాలని కానబెర్రాలో ప్రధాని మెంజీస్ కోరారు. కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశం యీఅంశాన్ని చర్చించాలని న్యూజీలాండ్ ప్రధాని వాల్టర్ నాష్ వెల్లింగ్టన్‌లో విలేఖరులతో చెప్పారు.

నేడే భారత వైమానికదళం వార్షికోత్సవం

హైదరాబాద్, మార్చి 31. దేశమంతటితోపాటు హైదరాబాద్ మాక్లింపేట్ ఎక్ ఫోర్సు స్టేషన్ కూడా రేపు భారత వైమానికదళం 27వ వార్షికోత్సవాన్ని జరుపుకొంటుంది. ఒక పెరేడ్ కూడా జరుగుతుంది. ఏప్రిల్ 2న సికింద్రాబాదు రేస్ కోర్సులో కార్నివాల్ జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య ప్రధాన అతిథిగా ఉంటారు. నేటి సాయంత్రం విలేఖరులకు పీర్యూ ఇవ్వబడింది. ఈసందర్భంగా రాష్ట్రపతి డా॥ప్రసాద్, వైమానిక దళాధిపతి ముఖర్జీ, సైనికదళాధిపతి తిమ్మయ్య, నౌకాదళాధిపతి కతారీ ప్రభృతులు సందేశాలు ఇస్తూ ఇంతవరకూ జరిగిన కృషిని ప్రస్తావించారు.

ఇండో-అరబ్ రిపబ్లిక్ మైత్రి ప్రపంచశాంతికి దోహదం చేస్తుంది

పాకిస్థాన్ నూతన తపాలా బిళ్లలు

భారత భూభాగాల్ని పాకిస్థాన్ భాగాలుగా చూపినందుకు తెలిపిన ఆక్షేపణకు మౌనం

న్యూఢిల్లీ, మార్చి 31

కొంత భారత భూభాగాన్ని పాకిస్థాన్ భూభాగంగా చూపిస్తూ ఇటీవల విడుదలైన పాకిస్థాన్ స్టాంపుల్ని గురించి పాకిస్థాన్ ప్రభుత్వానికి ఢిల్లీలోని పాక్ హైకమిషనర్‌కు భారత ప్రభుత్వం ఆక్షేపణలు పంపిందిగాని ఏమీ జవాబు రాలేదని నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని శ్రీ నెహ్రూ లోకసభలో తెలిపారు.

అంతకు మునుపు ఒక ప్రశ్నకు జవాబుగా పార్లమెంటరీ కార్యదర్శి సాదతఖాన్ ఇలా పాకిస్థాన్ స్టాంపులు ప్రచురించడం దురదృష్టకరమైన ప్రచార దృష్టిగల గిల్లి కజ్జా వ్యవహారమన్నారు.

మార్చి 28 న 6 పైసలు, రెండణాలు, అర్ధరూపాయి, రూపాయి పోస్టల్ బిళ్లల్ని విడుదల చేస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం 12 సంవత్సరాలుగా నానుతున్న కాశ్మీర్ సమస్య దృష్ట్యా పాకిస్థాన్ ఇండియాకు సంబంధించి జమ్మూ-కాశ్మీర్ అసలు స్థితిని భౌగోళికంగా వివరించే అవకాశాన్ని తంతి తపాలాశాఖ వినియోగించుకున్నట్లు ఒక ప్రకటన కావించింది.

ఈ బిళ్లలు అంటించి పంపబడే వస్తువుల్ని భారత తంతి తపాలాశాఖ నిరాకరించే ఏర్పాట్లు చేశారా అన్న ప్రశ్నకు ప్రధాని జవాబిస్తూ ఇందుకు లోబడంత మంది అదనపు ఉద్యోగులు అవసర మౌతారనీ భూతద్దంలో చూస్తే తప్ప ఆ బిళ్లల వివరాలు తెలియవనీ పేర్కొన్నారు.

మోటారుపన్ను చట్టంక్రింద లైసెన్సింగ్ అధికార్లు

హైదరాబాద్, మార్చి 31

1931 మద్రాసు మోటారుబండ్ల పన్ను చట్టంక్రింద ప్రభుత్వం 1960 ఏప్రిల్ 1 వ తేదీనుండి ప్రాంతీయ రవాణా అధికారులను లైసెన్సింగ్ అధికార్లుగా నియమించింది.

ఆఫ్రికాలో గెరిల్లా యుద్ధంవిధ్వంసకాండలు

పార్లమెంటు చర్చలో కొందరు ఐరోపీయుల హెచ్చరిక

కేప్ టౌన్, మార్చి 31

దక్షిణాఫ్రికా సైనిక, నౌకాశాఖలకు చెందిన పదివేలసాయుధులు కేప్ టౌనుకు, ఆఫ్రికన్‌లు గల నగరాలు లాంగా, న్యాంగాలకు ఈ ఉదయము పంపబడ్డారు. నౌకాశాఖవారు న్యాంగాను, సైనికశాఖవారు లాంగాను చుట్టుముట్టారు. ఈనగరాలనుండి బయటికిగాని లోనికిగాని ఎవర్నీ పోనివ్వడంలేదు. న్యాంగాకుపోయే రోడ్లన్నింటిపై పోలీసులు అవరోధాలేర్పరిచారు.

నిన్న అత్యవసరాజ్ఞలనుబట్టి అరెస్టు చేయబడిన 44 గురిని ఒక న్యాయమూర్తి విచారించి విడుదలచేయనుండగా అతీర్పును ఆపివేయించడానికిగాను ఒకఉన్నత పోలీసు అధికారి యీఉదయం జోహెన్స్‌బర్గుకు వెళ్ళారు.

ప్రభుత్వానికి ఇతోధికాధికారాలనిచ్చే శాసనం రూపొందిస్తూ పార్లమెంట్ గతరాత్రి అంతా సమావేశం జరుపుతూనే ఉంది.

నిన్న జోహెన్స్‌బర్గులో 234 మంది అరెస్టయ్యారు.

గతరాత్రి పార్లమెంట్ సమావేశంలో ఆఫ్రికన్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఐరోపీయులు చర్చలో పాల్గొంటూ ఆఫ్రికాజాతీయ కాంగ్రెసు మున్నగుసంస్థల్ని నిషేధిస్తే ఐరోపీయులు తమ గోతిని తామే త్రవ్వుకున్నట్లు కాగలదని హెచ్చరించారు. ఆఫ్రికన్ల మొర వినకుంటే గెరిల్లాయుద్ధం, విధ్వంసకాండలకు వారు పూనుకోగలరనికూడా వారన్నారు.

వర్తమానార్థిక సంవత్సరంలో 3 కోట్ల వరకూ పొదుపు

న్యూఢిల్లీ, మార్చి 31

నేటితో అంతమవుతున్న వర్తమానార్థిక సంవత్సరానికి మూడు కోట్ల రూపాయల వరకూ పొదుపు జరిగి ఉంటుందని నేడు లోకసభలో ప్రవేశపెట్టబడిన ప్రకటనలో వ్యక్తపరచబడినది. ప్రభుత్వం ద్వారా కాకుండా ఇతర స్వతంత్ర వ్యవస్థలు కార్పొరేషనులు మున్నగువాటి ద్వారా మరో 3578 లక్షల పొదుపు జరిగిఉంటుందని అందు వివరించబడినది.

కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగే పొదుపులో రైల్వేలకుచెందిన పొదుపు 2.64 కోట్లు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ గౌరవార్థం మొన్న బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలో ప్రధాని నెహ్రూ విందు చేసిన నప్పటి చిత్రం.

గుడ్సు రైలునాపి లక్ష విలువచేసే టైర్ల దోపిడీ

ఇటావా స్టేషన్‌వద్ద సంఘటన

ఆగ్రా, మార్చి 31

ఇటావా, సరై భూపత్ స్టేషన్ల మధ్య 29వ తేదీ తెల్లవారుజామున సాయుధ దోపిడి దొంగలు కొందరు 441 అప్ గుడ్సుబండిని ఆపి దోచుకున్నట్లు యిక్కడికి వార్తలందాయి.

ఇటావానుండి రెండు మైళ్ళు నడిచిన తర్వాత రైలు ఆపబడింది. అందులో ఒక వాగెనును సాయుధ చోరులు తెరిచి అందులోనుండి లక్ష రూపాయల విలువగల టైర్లు దోచుకొని ఒక ట్రక్కులో వేసుకొని పరారీ అయ్యారు.

రైల్వే రక్షక దళానికి సమీపనుగా ఉన్న పొలాల్లో 12 టైర్లు దొరికాయి. దర్యాప్తు సాగుతున్నది.

హరిజన నాయకుడు శ్రీ ఎస్. ఆర్. జాబయ్య మృతికి సంతాపాన్ని తెలిపేందుకు నేటి సాయంత్రం 6 గంటలకు తిలక్ మెమోరియల్ హాలులో సభ జరుగుతుంది. ముఖ్యమంత్రి సంజీవయ్య, లఘు పరిశ్రమల మంత్రి కొండా లక్ష్మణ్, డిప్యూటీ స్పీకర్ సదాలక్ష్మిగారలు ప్రసంగిస్తారు.

ద్విభాషా బొంబాయి రాష్ట్రవిభజన బిల్లు

సెలక్టు కమిటీకి నివేదించాలని లోకసభలో పంత్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 31

మే 1 న ఏర్పడే మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలపట్ల సోదరత్వం, సహకార భావాలతోవ్యవహరించాలని మహారాష్ట్రులు, గుజరాతీయులకు విజ్ఞప్తిచేస్తూ హోంమంత్రి పంత్ నేడు లోకసభలో బొంబాయి రాష్ట్ర పునర్నిర్మాణ బిల్లును 45 గురు సభ్యులుగల సంయుక్త సెలక్టుకమిటీకి నివేదించాలని ప్రతిపాదించారు. ఈబిల్లు ఆమోదంతో రాష్ట్రాల పునర్నిర్మాణ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఏప్రిల్ 14 లోగా నివేదికను సమర్పించాలని సెలక్టు కమిటీ కోరబడుతుంది.

శ్రీ డాంగే (కమ్యూ), ఎస్. జి. గోరె (పి.ఎస్.పి.) ఇందూలాల్ యాజ్ఞిక్ (మహాగుజరాత్ జనతా పరిషత్) ప్రభృతులు నేడు పంత్ ప్రతిపాదనను బలపరుస్తూ ప్రసంగించారు. అయితే విదర్భ కాంగ్రెసు నాయకుడు డా॥ ఎం.ఎస్. అనే ప్రత్యేక విదర్భ రాష్ట్రాన్ని ఏర్పాటుచేయనందుకు విచారాన్ని వ్యక్తపరిచారు. చర్చ రేపు కొనసాగుతుంది.

దక్షిణాఫ్రికా సంఘటనలు అతి దారుణమైనవి

పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రెసిడెంటు నాసర్ ప్రసంగం

నెహ్రూతో చర్చల ముగింపు

న్యూఢిల్లీ, మార్చి 31

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నేడిక్కడ పార్లమెంటు ఉభయసభల సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ అరబ్ రిపబ్లిక్-భారతదేశాలప్రజల చిరకాలమైత్రి శాంతి, సౌభాగ్యాలు కావలసి ఉన్న యీ ప్రపంచంలో శాంతిస్థాపనకు దోహదం చేయగలవనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

అన్నివిధాలైన దుండగచర్యలనుండి విముక్తి పొందడానికి ఆసియా, ఆఫ్రికాదేశాలసమైక్య కృషి అవసరమన్నారు.

సూయజ్ క్లిష్టత సమయంలో ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రతినిధిగా భారత దేశం వ్యవహరించి తమకెంతో సహాయం చేసిందని ఆయన నన్నారు. అందు శాయన హృదయపూర్వక కృతజ్ఞతలు అర్పించారు.

మానవత్వం, కాలగమనాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఏమాత్రం గుర్తించలేదని యిటీవల అక్కడ జరిగిన సంఘటనలు స్పష్టం చేస్తున్నవని నాసర్ అన్నారు.

ఉభయ దేశాలు వివేక వంతమైన తటస్థ వైఖరిని అవలంబిస్తున్నవని అన్నారు. సైనిక ఒప్పందాల విధానం విఫలమైనదన్నారు. సమానత్వంపై ఆధారపడిన మైత్రి, సహకారం వలననే సర్వతోముఖాభివృద్ధిని సాధించవచ్చుననీ, దురాక్రమణవలన ప్రయోజనం ఉండదనీ అగ్రరాజ్యాలు కూడ యిప్పుడు గుర్తిస్తున్న వన్నారు.

ఐదేండ్లక్రితం తాను ఆసియా-ఆఫ్రికామైత్రిని ప్రస్తావించాననీ, అది ప్పుడు బాగాబలపడిందనీ నాసర్ అన్నారు. ఆఫ్రికాలో ఒకదానితరువాత ఒక దేశం స్వాతంత్ర్యాన్ని పొందుతున్నాయి.

రాధాకృష్ణన్ స్వాగతం

పార్లమెంట్ ఉభయసభల సభ్యులనుద్దేశించి ప్రసంగించడానికి వచ్చిన నాసర్ చక్కనిప్రసంగానికి లోకసభ

(నాల్గువ పేజీ చూడుడు)

మోటారుపన్ను చట్టంక్రింద లైసెన్సింగ్ అధికార్లు

హైదరాబాద్, మార్చి 31

1931 మద్రాసు మోటారుబండ్ల పన్ను చట్టంక్రింద ప్రభుత్వం 1960 ఏప్రిల్ 1 వ తేదీనుండి ప్రాంతీయ రవాణా అధికారులను లైసెన్సింగ్ అధికార్లుగా నియమించింది.

సాధారణ రేట్లు మీద 3 దినములలో డెలివరీ

అర్జంటు డెలివరీ 6 గంటలలో

పైపన్స్ ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

ఫార్వర్డ్ మార్కెటింగ్‌లో దుర్నీతి నిరోధం

ప్రభుత్వం త్వరలో ఒక బిల్లు తెస్తుందని శ్రీ శాస్త్రి: కొత్తదిగుమతి విధానం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31

ఫార్వర్డు మార్కెటింగ్‌లోని దుర్నీతినిఅరికట్టడానికై ఫార్వర్డు మార్కెట్లను క్రమపరిచే శాసనాన్ని కట్టుదిట్టంచేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు లోకసభలో ప్రకటించారు.

ఫార్వర్డ్ వ్యాపారంలో నిమగ్నమయ్యే సంస్థలన్నిటిని రిజిస్టర్ చేయడానికి అవకాశమిచ్చేబిల్లును రూపొందిస్తున్నామనీ, రోడ్డు ప్రక్క వ్యాపారాన్ని, ఆవ్యాపారరేట్ల ప్రచురణను నిషేధిస్తామనీ ఆయనన్నారు.

కొత్తదిగుమతివిధానం

ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య ప్రభుత్వ కొత్తదిగుమతివిధానం నేడు ప్రకటించబడింది. లఘు, భారీపరిశ్రమలకు సహాయంచేసేనిమిత్తం వివిధ యోగదార్లకు, పేరుగల దిగుమతిదార్లకు ఏటా లైసెన్సులివ్వాలనీ, అవసరమైన పారిశ్రామిక ముడిపదార్థాలు, విడిభాగాల్ని కొంతెం ఎక్కువగాదిగుమతి చేసుకోవాలనీ, వినియోగదార్లు దిగుమతిచేసుకొనే వస్తువుల జాబితాను [illegible]

ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఉపఎన్నికలు

న్యూఢిల్లీ, మార్చి 31

లోకసభకు ఒకసభ్యుణ్ణీ, రాష్ట్ర శాసనసభకు ఒకసభ్యుణ్ణీ ఎన్నుకునే నిమిత్తం 1960 మే 9న ఆంధ్రప్రదేశ్‌లోని రెండు నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది. విశాఖపట్టణం నియోజకవర్గంలో లోక్‌సభకు ఉపఎన్నిక జరుగుతుంది. శ్రీ పూసపాటి విజయరామగజపతి రాజు రాజీనామా ఇవ్వడంవల్ల యీసీటు ఖాళీఅయింది. కాంగ్రెసు అభ్యర్థిగా క్రికెట్ నిపుణుడు విజ్జీ నామినేషన్ వేశారు. కృష్ణగవరపుకోట నియోజకవర్గంలో అసెంబ్లీకి ఉపఎన్నిక జరుగుతుంది. శ్రీ గుజ్జల రామునాయుడి మృతివల్ల యీస్థానం ఖాళీఅయింది. ఈరెండుఉపఎన్నికలకు ఏప్రిల్ 9లోగా నామినేషన్లు దాఖలు చేయాలి. ఏప్రిల్ 12న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు ఏప్రిల్ 16వ తేదీలోగా తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవచ్చును.

సిద్ధమకరధ్వజ మాత్రలు

వీనియందు బంగార మధికముగా కలియును. కావున క్షయ, దగ్గు, ఆయాసము, అతిమూత్రము, మధుమేహము, కుక్షినష్టము, నపుంసకత్వము మొదలగు వ్యాధులను నిశ్చయముగ నశింపజేయును. మరియు సర్వవాతము, జీర్ణించిన సవాయి వ్యాధులు, జీర్ణించిన సెగ వ్యాధులు, బలహీనత వాత వ్యాధులు, ఉన్మాదము, అజీర్ణము, కుష్ఠింపుట మొదలగు వ్యాధులను ఉపశమింప జేయును. రక్తశుద్ధిని జేయును. శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును కలిగించును. ఇంత యేల? సమస్త వ్యాధులను నశింపజేయుననుటలో నెంతమాత్రము సందేహములేదు.

వీనిని రాత్రౌషధముగ సేవించునెడల భోజనమైన వెంటనే తాంబూలముతో సేవింపవలయును. ఇది నాడీ పుష్టిని కలిగించును. రక్తవృద్ధిని రక్తశుద్ధినిజేసి నరములకు బలమును కలిగించుటలో శ్రేష్ఠమైనదగుటచే శుక్ల దోషములను ఆర్తవ దోషములను పోగొట్టి సంతానము లేనివారికి గూడ సత్సంతానము కలిగించును. సహయిగాని, సెగగాని జీర్ణించుటచే, కలిగిన ఋతుశూల గర్భస్రావములు, నేత్రములు ఎఱ్ఱగ నుండుట, శరీరము పెచ్చగ నుండుట, చేతులు నల్లగనుండుట, గర్భములు తరచుపోవుట, పుట్టిన పిల్లలు తరచు మృతికొందుచుండుట మొదలగు వానిని నిస్సందేహముగా నశింపజేయును.

40 మాత్రలు రు. 15-0-0 లు.

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్స్

రాజమండ్రి

అశోక్ - మనోహర్ టాకీసులలో మొదటి సారిగా ప్రదర్శించబడుతున్న తెలుగు చిత్రం

బలకరమైన సన్నివేశములు- విశృంఖల ప్రేమ- కర్ణపేయమైన సంగీతం- అద్భుత సాహసకృత్యములతో నిరిడిన చిత్రం.

అలీబాబ: నిర్మాతలు సమర్పించు మరియొక గొప్ప కానుక.



అశోక్ హైద్రాబాదు. మనోహర్ సికింద్రాబాదు. లక్ష్మి వరంగల్.

ఆటల సమయాలు:- 2-15, 6.00 మరియు 9-30 గం॥

(Nima)

భద్రతాసమితి చర్చల నుండి దక్షిణాఫ్రికా ప్రతినిధి వర్గం ఉపసంహరణ

వాకౌట్ జరుపకుండా దౌత్య పరిశీలకులస్థలంలో బైఠాయింపు

న్యూయార్క్, మార్చి 31

దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన కల్లోలాల్ని గురించి చర్చించడానికి భద్రతాసమితి నిర్ణయించిన వెంటనే గతరాత్రి సమావేశం నుండి దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం ఉపసంహరించుకొన్నది. అయితే దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం వాకౌట్ జరిపి ఇక చర్చల్లో పాల్గొనబోదన్న వదంతికూడా ప్రచారమైంది. తాము వాకౌట్ జరిపింది లేనిది దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం నాయకుడు బ్రాండు ఫేరే తెలుపలేదు.

ఈ ప్రతినిధివర్గం మాత్రం సమితి సమావేశం జరుగుతున్న హాలునువిడిచి పోకుండాసాధారణంగా దౌత్యపరిశీలకులు కూర్చునే స్థలంగా కూర్చున్నది.

బ్రాండ్ ఫేరే సమితి నిర్ణయంపై తన ప్రభుత్వం నుండి ఆదేశాలు పొందాల్సి ఉందని తుది ప్రసంగం చేసినందున బహుశా తరువాతి చర్చల్లో పాల్గొనవచ్చునన్న సూచన కూడా ఉన్నట్లు కొందరు భావిస్తున్నారు.

అజెండా ఆమోదించబడిన వెంటనే బ్రిటిష్ ప్రతినిధి సర్ పీర్సన్ డిక్సన్ ఆక్షేపణ తెలుపలేదుగాని ఒక దేశపు ఎల్లలలో జరిగినవ్యవహారంపై చర్చించే హక్కు సమితి ఛార్టరుప్రకారం లేదని అభిప్రాయంప్రకటించాడు.

రాత్రి భద్రతా సమితి సమావేశం జరుగుతుండగానే దక్షిణాఫ్రికాలో సైన్యసమీకరణకు ఉత్తర్వులు జరిగినట్లు 10వేల మంది ఆఫ్రికన్ల కేప్ టౌన్ వైపు ప్రయాణిస్తున్నట్లు చేరిన వార్తలపై ఆయా ప్రతినిధి వర్గాలు జట్లుజట్లుగా ఏర్పడి చర్చించుకోడం మొదలుపెట్టారు.

ఫ్రెంచి ప్రతినిధి ఆర్మండు బెరార్డు కూడా బ్రిటిష్ ప్రతినిధి వెల్లడించిన అభిప్రాయమే వెల్లడించాడు.

ఇటలీ ప్రతినిధి సైనార్ ఎడిగియో ర్గానా ఆఫ్రేషియా దేశాల ప్రతిపాదనను సమర్థిస్తూ మాట్లాడాడు. రష్యా ప్రతినిధి ఆర్కెడిస్టాపోలోవ్ అజెండా అంశాన్ని బలపరిచాడు.

రు. 1500 ఖరీదుచేసే కొత్త ఇళ్ళ నమూనాలకై పరిశోధన

గ్రామ గృహనిర్మాణ జాతీయ గోష్ఠిలో సూచన

ఆనంద్, మార్చి 31

గ్రామప్రజలకు మేలురకము వసతులను కల్పించడానికి నమూనా గృహాలను నిర్మించడానికేగాక నమూనా గ్రామాలను నిర్మించడానికి ప్రాధాన్యము ఇవ్వాలని గ్రామప్రాంతాలలో గృహనిర్మాణ వ్యవహారాలపై జరిగిన గోష్ఠి సూచించింది. భారత ప్రభుత్వ జాతీయ భవన నిర్మాణ సంస్థ ఆధ్వర్యాన యిక్కడికి 5 మైళ్ళ దూరంలో గల వల్లభ్ విద్యానగరములో యీ గోష్ఠి ఏర్పాటు చేయబడింది. కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సప్లయిలశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చాందా యీ గోష్ఠిని ప్రారంభించారు. ఇది 28వ తేదీతో ముగిసింది.

ఇంజనీరు, వాస్తు శాస్త్రజ్ఞులూ, నగర ప్లానింగు నిపుణులూ, సాంఘిక ఆర్థిక శాస్త్రనేత్తలూ, గ్రామ గృహనిర్మాణ విషయాలపట్ల ఆసక్తిగల ఇతరులూ సుమారు 100 మంది యీ గోష్ఠికి హాజరైనారు. ప్రస్తుతమువున్న ఇళ్ళను బాగుచేసే విషయానికి గ్రామాల పునర్నిర్మాణ కార్యక్రమాలలో తగు ప్రాధాన్యము యివ్వాలనీ, 500 రూపాయలనుంచి 1500 రూపాయలు ఖరీదుచేసే కొత్త యిళ్ళకు నమూనాలుతయారుచేయడానికిపరిశోధనలు కొనసాగించాలనీ సూచించారు.

సహకార ప్రాతిపదికపై గృహనిర్మాణ పరిశ్రమలను స్థాపించి గ్రామ గృహనిర్మాణ పథకాల కృషితో వాటిని సమన్వయ పరచాలనీ, సమాజ వికాస అభివృద్ధి బ్లాకులూ, గ్రామ గృహనిర్మాణ శాఖలు, సంక్షేమశాఖల మధ్యకూడ సమన్వయము పెంపొందాలనీ, యీ పథకాలన్నీ వాస్తవిక దృష్టిపథముతో అమలు జరపాలని యీగోష్ఠి సూచించింది.

అణుశక్తి శాంతియుత ప్రయోజనాలు

ఇండియా డెన్మార్కులమధ్య సహకారం

కొత్తఢిల్లీ, మార్చి 31

అణుశక్తి శాంతియుత ప్రయోజనాలఅన్వేషణలో ఇండియా డెన్మార్కు దేశాలు పరస్పరం సహకరించుకొనగలవు. విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాను నేడు లోకసభలో ఈ విషయాన్ని తెలిపారు.

డేనిష్ అణుశక్తి కమిషను చైర్మెను ప్రొఫెసర్ నీల్స్ బోర్ ఈ సందర్భంగా డాక్టర్ భాభాకు తమ దేశం సందర్శించ వలసినదిగా ఆహ్వానించారు.

శాలివాహన సం॥ వైశాఖ శు॥ పంచమి బా॥ 6-38 రోహిణి తె 4-17 బా వ 7-23 మొ: 9-10 వరకు (శాలివాహన శకము: 12-1-1882) 1960 ఏప్రిల్ 1 శుక్రవారము

> "అన్యాయంబునఁ బొడలిన సైన్యముచే సమరజయము సమకూరదనూన న్యాయపరులు గాంతురు మాన్యత్వము దస్యులైన మనుజాధీశా!"
>
> -భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 1

శుక్రవారము

భారతదేశములో ఐక్య అరబ్ అధ్యక్షులు

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులైన మిస్టర్ నాసర్ భారత దేశానికి విచ్చేసినారు. వీరు మన దేశములో పన్నెండు రోజుల పర్యటన ప్రారంభించినారు. ఈ పర్యటన సందర్భములో వారు మనదేశములోని వివిధప్రాంతాలకు వెళ్ళి, పరిస్థితులను స్వయముగా చూడగలరు. కొత్తఢిల్లీలో భారత రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ప్రభృతులు మిస్టర్ నాసర్‌కు భారత ప్రజల పక్షాన సుస్వాగతము నిచ్చియున్నారు. 'ఈద్' నాడు భారత దేశానికి మిస్టర్ నాసర్ విచ్చేయుటలో గల ఔచిత్యము గమనించదగి యున్నది. ఆయనకు భారతనాయకులు సుస్వాగతములతోపాటు 'ఈద్'శుభాభినందనలుగూడ అందజేసినారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు మిస్టర్ నాసర్ భారత దేశానికి క్రొత్తవారు కారు. ఇంతకు పూర్వము అయిదు సంవత్సరాలకు ముందు వారొక పర్యాయము భారత దేశానికి విచ్చేసియుండిరి. భారత దేశముతో ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు గాఢమైన స్నేహ సంబంధాలు కలవు. రెండు సంవత్సరాలనుండి ప్రస్తుత పర్యటన కార్యక్రమము ఆలోచించ బడుచున్నది; కాని తీరిక దొరకనందున కొంత ఆలస్యము జరిగినది. ప్రస్తుత పర్యటన కార్యక్రమము విజయవంతముగా కొనసాగగలదని ఆశించుచున్నాము.

పత్రికలలో ప్రకటితమైన వార్తల ప్రకారము జనరలు నాసర్ పర్యటనకు ప్రత్యేకమైన రాజకీయ ప్రాధాన్యము లేదు. భారత, ఐక్య అరబ్ రిపబ్లికుల మధ్య ప్రత్యేకమైన రాజకీయ సమస్యలు యేమియునులేవు. ఈ పర్యటన సుహృద్భావ సూచకమైన పర్యటన. ఐక్య అరబ్ రిపబ్లికు అధ్యక్షులు గావించిన మొదటి ప్రసంగములో పర్యటన ఉద్దేశమును ప్రస్తావించుచు, తాము భారతదేశము లోజరుగుచున్న అభివృద్ధిని విశేషించి చిన్నతరహా పరిశ్రమలను మరియు పరిశోధనా సంస్థలను స్వయముగా పరిశీలించి సంగతులను తెలుసుకొనగలమని చెప్పియున్నారు. ఐక్య అరబ్ రిపబ్లిక్ యెదుర్కొనుచున్న రాజకీయ సమస్యలు రెండు కలవు. ఇందులో మొదటిది ఇజ్రాయిల్ సమస్య; రెండవదిఈరాఖ్ సమస్య, భారత ప్రధానమంత్రితో ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు జరుపు సంభాషణల సందర్భమున యీ రెండు సమస్యలు ప్రాధాన్యము వహించగలవని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుచున్నారు. ఈ ఉభయుల మధ్య జరుగు చర్చలసందర్భమున మధ్యప్రాచ్య రాజకీయరంగము సమగ్రముగా సమీక్షింపబడగలదనికూడ ఆశించవచ్చును. మధ్య ప్రాచ్యము ప్రపంచ రాజకీయాలకు ఒక కీలక స్థానముగా నున్నది.

అరబ్ రాజ్యాల జాతీయ భావాలకు, స్వాతంత్ర్య కాంక్షలకు మిస్టరునాసర్ ప్రాతినిధ్యము వహించుచున్నారని భారత రిపబ్లికు అధ్యక్షులు తమ స్వాగతోపన్యాసములో వివరించియున్నారు. ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని దేశాలలో యీనాడు ఒక నూతన చైతన్యము, జాగృతి, జాతీయ భావము, స్వాతంత్ర్య కాంక్ష ఉప్పొంగుచున్నవి. వీనియన్నింటి యొక్క ప్రతిబింబమును మనము ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులైన మిస్టరు నాసర్ లో చూడవచ్చును. ఐక్య అరబ్ రిపబ్లికు యెదుర్కొనుచున్న సమస్యలవంటి సమస్యలను భారత దేశముగూడ యెదుర్కొనుచున్నందువలన, అరబ్ దేశాల జాతీయ భావాలను భారత దేశము చక్కగా అర్థముచేసికొనుచున్నదని డాక్టరు రాజేంద్రప్రసాద్ గారు చెప్పిన మాటలుగమనించ దగియున్నవి.

భారత అరబ్ రిపబ్లికు దేశాల మైత్రి యీనాటిదికాదు. చరిత్రకు అందని ప్రాచీన కాలమునుండి యీ ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు నెలకొనియుండెను. సరియైన తేదీలతోపాటు కాల నిర్ణయము చేయలేక పోయినప్పటికిని, చరిత్ర పరిశోధకులు యీ సత్యమును అంగీకరించియున్నారు. ఈ ఉభయదేశాల స్నేహ సంబంధాలకు రాజకీయాలు మాత్రమే ముఖ్యప్రాతిపదిక కాలేదు. వైజ్ఞానికముగా యీ ఉభయదేశాలు గాఢమైన సంబంధాలు కలిగియుండిన సత్యము సుప్రసిద్ధమైనది. గణిత శాస్త్రము, విజ్ఞాన శాస్త్రము యీ ఉభయదేశాలమధ్య దృఢమైన బంధములుగా నుండిన సత్యము సుప్రసిద్ధమైనది. మిస్టరు నాసరు పర్యటన వలన యీ ఉభయ దేశాల స్నేహసంబంధాలు యితోధికముగా దృఢపడి జగత్కల్యాణమునకు కారణభూతము కాగలవని ఆశించుచున్నాము.

సోషలిస్టుపార్టీ శాసనోల్లంఘన ఉద్యమం

మేనెల మొదటితేదీనుండి దేశవ్యాప్తంగా

హైదరాబాద్, మార్చి 31

1960 మే 1 వ తేదీ నుండి దేశవ్యాప్తంగా శాసనోల్లంఘన ఉద్యమాన్ని తమ పార్టీ ప్రారంభించగలదని సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి ధనిక్ లాల్ మండల్ సూచించారు.

ఇరువదివేలనుండి 25 వేలమంది ఈ శాసనోల్లంఘన సత్యాగ్రహంలో పాల్గొనగలరని తాము ఆశిస్తున్నామని శ్రీ మండల్ అన్నారు.

ప్రధాని నెహ్రూకు క్రితం నవంబరులో తమపార్టీ ఒక మెమొరాండాన్ని అందజేసినదని దానికి యింతవరకు సమాధానం అందలేదని అందువలన ఈప్రత్యక్షచర్యకు పూనుకుంటున్నామని అన్నారు.

దక్షిణాఫ్రికా పరిస్థితి ప్రపంచ శాంతికి భంగకరం

ఇటీవలి సంఘటనలను ఆంతరంగిక విషయాలుగా తీసుకొనవీలులేదని భద్రతామండలిలో శ్రీ ఝా వాదన

న్యూయార్క్, మార్చి 31

ఆఫ్రికన్‌ల పెద్దపెట్టున నిర్దాక్షిణ్యంగా చంపడం హింసాచర్యల ద్వారా అణచడం సమితి నియమావళికి మానవస్వత్వాల ప్రణాళికకు భిన్నమని దక్షిణాఫ్రికా ప్రభుత్వ చర్యలు ప్రపంచ శాంతికి ప్రమాదాన్ని సృష్టిస్తున్నాయనిభద్రతామండలిముందు భారత ప్రతినిధి సి. ఎస్. ఝా వాదించారు.

సమితిలో భారత శాశ్వత ప్రతినిధి అగు శ్రీ ఝా దక్షిణాఫ్రికా ప్రభుత్వము అతి వికృతముగా జాతి విచక్షణ విధానాన్ని అనుసరిస్తూ ఆఫ్రికన్‌లకు వారి దేశములోనే నివసించడానికి నీడలేకుండా చేస్తున్నదని జాత్యాధిక్యతా సిద్ధాంతాన్ని దాని తీవ్ర పరిణామాలను నిర్లక్ష్యము చేయదలవడం ప్రపంచ యుద్ధాన్ని ఆహ్వానించడమే కాగలదన్నారు.

ఆఫ్రికన్‌లపై దక్షిణాఫ్రికా ప్రభుత్వము జరుపుతున్న క్రూరకృత్యాల భద్రతామండలి మధ్యాహ్న సమావేశములో భారత ప్రతినిధి వర్ణించారు. భారతదేశము భద్రతామండలిలో సభ్యత్వ రాజ్యము కాకున్నా ఈ సమస్యపై మాట్లాడటానికి అవకాశం ఇవ్వబడినది.

భద్రతామండలి ఉదయపు సమావేశములో ఈ అంశాన్ని చర్చించడానికి నిర్ణయించినది. దక్షిణాఫ్రికా ప్రతినిధి వర్గము ఇందుకు ఆక్షేపణ సూచకముగా సమావేశమునుండి ఉపసంహరించుకొన్నది. తాను ముందు ఏ విధానాన్ని అనుసరించాలో తమ ప్రభుత్వం నుండి ఆదేశాలకై దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గము నిరీక్షిస్తున్నది. ఈ ప్రతినిధి వర్గనాయకుడు బ్రాండ్ మోరేభద్రతామండలి ఈ కల్లోలాల్ని చర్చింప బూనడము తగనిదని ఏ ప్రభుత్వము శాంతి భద్రతలకు భిన్నమైన ప్రదర్శనలను ఉద్రేకపూరిత చర్యలను సహింపబోదని అన్నాడు. పోలీసులు స్వయంరక్షణార్థమే కాల్పుల జరపారని వివరించాడు.

భారత ప్రతినిధి శ్రీ ఝా దక్షిణాఫ్రికా ప్రతినిధి వాదన సత్యాదూరముగా ఉన్నదని పోలీసులు స్వయంరక్షణార్థము కాల్పులు జరిపారని అనడము సరికాదన్నారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు డిప్యూటీ ప్రసిడెంట్ ఆలివర్ టాంబో భద్రతామండలికి నివేదించుకొనడానికి స్వయముగా ఇక్కడికి వస్తున్నట్టు కేబుల్ అందినదని తెలిపారు. భద్రతామండలి ఆతని నివేదనను వినడానికి అంగీకరించే పక్షములో వాస్తమైన విషయాలు ఇంకా చాలా తెలియగలవన్నారు.

ఈమధ్య దక్షిణాఫ్రికాలో జరిగిన సంఘటనల కేవలము ఆంతరంగిక విషయాలుగా తీసుకొన వీలులేదని ఎందుకనగా ఈజాతి విద్వేష విధానం దాని దుష్ఫలితాలు ఒక్క ఆదేశానికే పరిమితము కాక ఇతర ప్రాంతాలకు వ్యాపించి తీవ్ర పరిణామాలకు దారితీయగల అవకాశము ఉన్నదన్నారు. పూర్తి ప్రపంచానికి సంయుక్త రాజ్య సమితికి ఇది చాలా ఆందోళనకరంగా పరిణమించినదని వర్ణించారు. దక్షిణాఫ్రికా పరిస్థితి అంతర్జాతీయ శాంతికి భంగకరమని ఉద్ఘాటించారు.

దేశంలో దంపుడు బియ్యం ఉత్పత్తి పెంపుదల

న్యూఢిల్లీ, మార్చి 31

దేశములో దంపుడు బియ్యము ఉత్పత్తి 55 56లో 5 లక్షల మణుగులుండగా 58-59 నాటికి 11 లక్షల మణుగులకు పెరిగినట్లు లోకసభలో పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్ షా తెలిపారు.

దంపుడు బియ్యము పరిశ్రమను ప్రోత్సహించే నిమిత్తము మరుగుకు 37 నయాపైసల చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతున్నది. అయితే మిల్లులతో పని లేకుండా వ్యవహరించ డానికిగాని కొత్త మిల్లుల స్థాపనను క్రమపరచడానికిగాని అనువైన స్థాయికి ఇంకా దంపుడు బియ్యము పరిశ్రమ చేరుకోలేదనికూడా ఆయన చెప్పారు.

...—

చిక్కడపల్లిలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవాలు భక్తజన సంఘం ఆధ్వర్యాన ఏప్రిల్ 5, 6, 7 తేదీలలో జరుగుతాయి 5వ తేదీ సాయంత్రం రోహిణీ బృందం వారి "కురుక్షేత్రం" బుర్రకథ ఉంటుంది.

ఆఫ్రికన్‌లపై హింసాచర్యలు

ఐసెన్‌హోవర్ విచార ప్రకటన

వాషింగ్‌టన్, మార్చి 31

దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్లపై జరిగిన హింసాచర్యలకు ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ తమ విచారాన్ని వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలకు మంచి జీవనపరిస్థితుల కల్పించ వలసి ఉన్నదని అభిప్రాయ పడినారు.

పత్రికా ప్రతినిధులు దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన దారుణాల గూర్చి ప్రశ్నింపగా పైవిధంగా అన్నారు. యింతకన్నా తాము ఎక్కువగా చెప్పవలసినదేమీలేదని సెక్రెటరీ ఆఫ్ స్టేటు క్రిస్టియన్ హెర్టర్ ఈ సంఘటనల గూర్చి ప్రభుత్వ అభిప్రాయాన్ని యీవరకే తెలిపారని సూచించారు.

మతసామరస్యాన్ని పరిపోషించాలి

గవర్నరు భీమసేన సచారు వివరణ

హైదరాబాదు, మార్చి 31

మతసామరస్యం తత్సంబంధాల పరిపోషించుకోవాల్సిన అవశ్యకతను గూర్చి రాష్ట్రగవర్నర్ భీమసేనసచార్ నొక్కి వక్కాణించారు.

ఈమధ్య ఈద్ మిలాప్ సందర్భంగా మాట్లాడుతూ గవర్నర్ ఏ మతాన్ని అయినా సరిగా అవగాహన చేసుకోవాలనీ అన్న విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని బోధించేవేనని అన్నారు. బాహ్యసాంప్రదాయాల పాటించినంత మాత్రాన మత సిద్ధాంతాల సరిగా అనుసరించినట్లూ కాదని పొరుగువారి హృదయాలలో ప్రేమను సంపాదించుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య గూడా మాట్లాడారు.

నవ్యాంధ్ర కళాకేంద్రం ప్రారంభోత్సవం

సికింద్రాబాద్, మార్చి 31

ఉగాదినాటిసాయంత్రం నవ్యాంధ్ర కళాకేంద్రం అనేసంస్థ (సాహిత్యము, సంగీతము, నాటకాలు, నృత్యములకు సంబంధించినది) సీతాఫలమండి మిడిల్ స్కూలు ఆవరణలో ప్రారంభించబడినది. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభకు డా॥ దివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహించారు. సంఘ కార్యకర్త శ్రీ యం.వి.యస్. చలపతిరావు స్వాగతం చెప్పారు. డా॥ దివాకర్ల "సీతాఫలమండి గ్రంథాలయకార్యదర్శి శ్రీ చలపతిరావు సేవానిరతి వలన గ్రంథాలయం ఏవిధంగాదినదినాభివృద్ధి చెందుతున్నదో ఆ విధంగానే ఈసంస్థకూడ (నవ్యాంధ్రకళాకేంద్రం) వారి సేవానిరతివలన దినదినాభివృద్ధి నొందుతుందని భావిస్తున్నానన్నారు. లక్ష్మి, సరస్వతి చిత్రపటాలకు నన్నుపుష్పమాలలు వేసి, జ్యోతి వెలిగించి ప్రారంభం చేయుమన్నారు, ముదావహము అనిపేర్కొనిఅందరూసహాయ మొనరించి సంస్థ చిరకాలము వర్ధిల్లేటట్లు చేస్తారని ఆశిస్తున్నానన్నారు."

శ్రీ పి.యస్.ఆర్. అప్పారావు నాటకాలను గురించి ఉపన్యసించారు. శ్రీ దాశరథి, శ్రీ నారాయణరెడ్డి కావ్యగానం చేశారు.

తదనంతరం "చెప్పేవింటాడూ...?" అనే ప్రహసనం, బేబీ తారాబాయి నృత్య ప్రదర్శనం. మాస్టరు వరద రాజులు నాగమణి నృత్యం, శ్రీరామచందర్ ఏకపాత్రాభినయం ప్రదర్శించ బడినవి.

శ్రీ కె. హరిగోపాలు వందన సమర్పణ గావించారు. .....

ఆలిండియా "బాస్కెట్ బాల్" ఆటలపోటీలు

తణుకు, మార్చి 31

"ఆంధ్ర ఎమెచ్యూర్స్" ఆధ్వర్యాన తణుకులో మే 21,22,23 24 తేదీలలో స్త్రీలకు, పురుషులకు జరుపబడు శ్రీ సీడదవోలు వెంకట్రామయ్య మెమోరియల్ "బాస్కెట్ బాల్ టోర్నమెంట్సు" లో పాల్గొనుటకు (ఆట గాండ్రి సంఖ్య --10, స్త్రీల జట్టుకు --10) పూర్తిచేసిన ఎంట్రీ ఫారములు పంపే చివరితేదీ మే 7 ఎంట్రీఫారములు యితర వివరములకు శ్రీ ఆర్. యన్. శర్మ సెక్రటరీ "ఆంధ్ర ఎమెచ్యూర్స్" "రంగావధుల అప్‌స్టేర్స్" తణుకు- ప॥గో॥ జిల్లా అని వ్రాయవలెను. టోర్నమెంటులోపాల్గొనువారి కందరికీ వసతి, భోజన సౌకర్యములు ఉచితముగా ఏర్పాటు చేయబడుతాయని తెలుపబడింది.

విద్యా కార్యక్రమానికి టి. సి.యం. సహాయం

ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 31

భారతప్రభుత్వం అమెరికా సాంకేతిక సహకార సంస్థ (టి. సి. యం.) మధ్య ఈనెల28న జరిగినఒకకొత్తఒప్పందంక్రింద వృత్తివిద్యను అభివృద్ధి పరచే జాతీయ కార్యక్రమానికి సహాయం సమకూరుతుంది.

ఈ ఒప్పందంలో ఇండియాలో బేసిక్ విద్య, దృశ్య శ్రవణ విద్యా కార్యక్రమాలలో పరిశోధనకుతోడ్పడే నిమిత్తం న్యూయార్కులోని కొలంబియా విశ్వవిద్యాలయం టీచర్స్ కాలేజీనుంచి కాంట్రాక్టు పద్ధతి పై ఇద్దరు ప్రొఫెసర్లను పంపించే ఏర్పాటు ఉన్నది. ఈ కాంట్రాక్టుక్రింద అయ్యే ఖర్చులకుగాను టి. సి.యం 1,02,000 డాలర్లు, మరి 3,40,000రూపాయలూ కేటాయించింది. ఇంతకుముందు కొలంబియా విశ్వ విద్యాలయం టీచర్సు కాలేజినుంచి అయిదుగురు అమెరికను విద్యానిపుణులు భారతదేశంలో పని చేయటానికి, 17 మంది భారతీయ ఉపాధ్యాయులు అమెరికాలో శిక్షణ పొందటానికి చేసుకొన్న ఒక కాంట్రాక్టు కాలం ఈకొత్త ఒప్పందం వల్ల పొడిగించ బడుతుంది.

.....

నేడేఢిల్లీకి ఇండోనీషియా అధ్యక్షుని రాక

యుగోస్లావియా, ఈజిప్టు పర్యటనకు వెళ్ళుతూ

న్యూఢిల్లీ, మార్చి 31

రేపురాత్రి 9॥లకు ఇండోనీషియా అధ్యక్షులు ప్రెసిడెంటుసుకర్నో ఢిల్లీకి రానున్నారు. ఇక్కడ 8 గంటలు ఆగుతారు. పాలం విమానాశ్రయములో వీరికి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు, ఇతరులు స్వాగతం యివ్వగలరు. ప్రెసిడెంటు సుకర్నో నెహ్రూ ఇంట ఆగుతారు. విందుగుడిచిన తరువాత సంప్రదింపులు జరుపుతారు. యుగోస్లావియా, ఈజిప్టు దేశాల సుహృద్భావ పర్యటనకై వీరు విదేశాంగమంత్రి డా॥ సుబాండ్రియో మరో ఇరువది పడుగురితో వెళ్ళుతున్నారు.

.....

ఇండియాకు వచ్చిన టిబెట్ కాందిశీకులు

50 మంది చైనాజాతీయులు కలరని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 31

టిబెట్ నుండి భారతదేశానికివచ్చిన కాందిశీకుల్లో దాదాపు 50 మంది చైనా జాతీయులున్నారని నేడులోకసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

రామ్‌కిషన్ గుప్త వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ 50 మందిని ప్రభుత్వం క్రమంగా మనదేశంనుండి బయటికి పంపివేయ గలదని అన్నారు. వీరు తమదేశం వెళ్ళిపోవ ఇచ్ఛగిస్తున్నారా అన్న ప్రశ్నకు లేదని సమాధానము వచ్చినది. వారి ఇష్టానికి విరుద్ధంగా వాళ్లను ప్రభుత్వం వెళ్లగొట్ట దలుస్తున్నదా అనిఅడుగగా ప్రభుత్వం తాము ఈ ప్రశ్నకు నిక్కచ్చిగా సమాధానం చెప్పలేమన్నారు.

ఇప్పటికి టిబెట్ నుండి కాందిశీకులు వస్తూనే ఉన్నారని అయితే వీరిసంఖ్య స్వల్పమని నెహ్రూ తెలిపారు.

...—

పొదుపు ఉద్యమంక్రింద రు. లక్ష వసూలు

కర్నూలుజిల్లాలో మల్లారెడ్డి వేదనగర్ పంచాయతీ సమితి కృషి

కర్నూలు, మార్చి 31

ఆళ్లగడ్డ తాలూకా మల్లారెడ్డి వేదనగర్ పంచాయతీ సమితి జాతీయ పొదుపు ఉద్యమ కార్యక్రమములో ఒక లక్ష రూపాయలు వసూలుచేశారు. ఈ సమితికి నిర్ణయించిన మొత్తాన్ని నిర్ణీత కాలంలోనే వసూలు చేయడమే గాక, జిల్లాలో అగ్రస్థానం అలంకరించినదని సమితి అధ్యక్షులు డాక్టరు శ్రీ పి. పుల్లారెడ్డి తెల్పుతున్నారు

(మా. వి)

కోహీరు ప్రజల ఇబ్బంది

జహీరాబాద్, మార్చి 31

జహీరాబాద్ తాలూకా కోహీర్ నుంచి అందినవార్తలను బట్టి అచటి ప్రజలకు వార్తాపత్రికలు, యితరపత్రికలు స్థానికపోస్టాఫీసునుంచి సకాలంలో అందుట లేదని, అంతేగాక మనియార్డరులు జాబులు అస్తవ్యస్తంగా చేరుతున్నందుకు చాల యాతనలకు గురియగుచున్నారని తెలియబరచ బడుతున్నది.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విరుద్ధపాత్ర

గుంటూరు శాఖ రజతోత్సవ సభలో మేజరు కె. ఎన్. రావు ప్రస్తావన

గుంటూరు, మార్చి 31

ప్రజల నెదుర్కొంటున్న ఆరోగ్యవైద్యసమస్యల్ని పరిష్కరించడంలో భారత ప్రభుత్వంతో సహకరించేందుకు బదులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విరుద్ధపాత్రవహిస్తున్నదనిరాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావు తెలిపారు.

భట్ కమిటీ సిఫార్సుల్ని కేంద్రం ఆమోదించినదిగాని వాటిని అమలుపరిచేందుకు తగినస్తోమత లేకపోతున్నదని మేజర్ రావు అన్నారు.

గుంటూరు వైద్య కళాశాల ఆవరణలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరుశాఖ రజతోత్సవాలకు మేజర్ కె. ఎన్. రావు మంగళహారం నాడు ప్రారంభోత్సవం జరిపారు. ఆయనకు అసోసియేషన్ శాఖ అధ్యక్షుడు డా॥ హెచ్. మునుస్వామి, ఉపాధ్యక్షుడు డా॥ ఎస్. చంద్రమౌళి, కార్యదర్శి డా॥ వి. అనంతరాం, సంయుక్త కార్యదర్శి డా॥ సి. రాందాస్‌లు స్వాగతమిచ్చారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ 1929 లోను జిల్లా శాఖ 1935 లోను ఏర్పడ్డాయి. ఆదిలో సంస్థపటిష్టంగా పెరగడానికై డా॥ హనుమంతరావు, డా॥ ఎ. ఎస్. చలపతిరావు, డా॥ పి. వీరయ్యచౌదరి, డా॥ జాన్‌లు కృషి చేశారు. గుంటూరు వైద్యకళాశాలకుమద్రాసుమాజీఆరోగ్యమంత్రిణి శ్రీమతి ఆచంట రుక్మిణమ్మ జీవప్రమాణ చిత్రాన్ని అసోసియేషన్ బహూకరించింది.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్య రంగంలో సంపూర్ణప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ అనీ అవసర సమయాలలో ప్రభుత్వంతో సహకరించడానికి తామెప్పుడూ సిద్ధమేఅనీ స్వాగతోపన్యాసంలో డా॥ మునుస్వామి పేర్కొన్నారు.

మేజర్ కె. ఎన్. రావు తన ప్రసంగంలో ప్రభుత్వ ప్రియత్నాలకు అనుగుణంగా దోహదపడేట్లు ఆరోగ్యశిక్షణా సంస్థలుగాని సహకార సంస్థలుగాని ఏర్పడడం అవసరమని సూచించారు. ఇందుకు కాలేజీలు, హైస్కూళ్ల విద్యార్థులతోప్రారంభించి ఉద్యమం నిర్మింపబడాలని ఆయన ప్రతిపాదించారు.

సాధారణ వైద్యులికై ఒక కళాశాలను స్థాపించాలని ప్రభుత్వం తలపెడుతున్నదనీ ఇందుకు అసోసియేషన్ నుండి గాని దాని శాఖల నుండి గాని సూచనలు పంపితే ప్రభుత్వము పరిశీలించగలదనీ మేజర్ రావు అన్నారు.

తృతీయ ప్రణాళికలో గ్రామప్రాంతాల ఆరోగ్య పథకాలపట్ల, కుటుంబ నియంత్రణపట్ల శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో మంచినీటి సదుపాయాల విభాగాన్ని వైద్యశాఖకు కాకుండా ఆహారశాఖకు అధీనం చేయాలన్నారు. ప్రతివారికీ ఆరోగ్యవైద్య సౌకర్యాలు కల్పించబడడం ప్రాథమిక విధిగా పంచవర్షప్రణాళిక గుర్తింపబడినప్పటికీ భారతదేశంలో విజ్ఞానలోపంవల్ల గాని పరిపాలన లోపంవల్లగాని సాంఘిక కారణాల వల్లగాని సరైన ఆరోగ్య ప్రగతి కొనసాగే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు మేజర్ రావు పేర్కొన్నారు.

ప్రయివేటు డాక్టర్లంతా అసోసియేషనులోచేరి దాన్ని బలపరచాల్సిందిగా ఆయనకోరారు.

గుంటూరు జిల్లాశాఖకు రాష్ట్ర సంస్థ అధ్యక్షుడు డా॥ పి. ఎస్. శేషరు. 11రలు విరాళం ప్రకటించారు.

డా॥ సి. రాందాస్ అల్పాహార విందు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

హైవేసుశాఖ

టెండరు ప్రకటన

పబ్లిక్ వర్క్సుశాఖ కంట్రాక్టర్లవద్ద నుండి మరియు ప్రసిద్ధి వహించిన సంస్థలనుండి, సూపరింటెండింగు ఇంజనీరు, పబ్లిక్ వర్క్సు శాఖ, హెడ్ క్వార్టర్సు సర్కిల్ హైదరాబాదు వారిచే 30-4-60 తేదీ. సాయంత్రము 3-30 (ఐ. ఎస్. టి) గంటల వరకు హైదరాబాదు హనుమకొండ రోడ్డు "మైలు 8/0 నుంచి మైలు 7/0 మరియు 10/0 నుంచి మైలు 17/0 వరకు" (హైదరాబాదు జిల్ల

నాంపల్లిలో జరుగుతున్న వసంత నవరాత్ర్యుత్సవాల సందర్భంగా 2వ తేదీ శనివారంనాడు సాయంత్రం 6 గంటలకు ప్రసన్న భారతాన్ని గురించి శ్రీవాజపేయాజుల సుబ్బారాయుడు ప్రసంగిస్తారు. రాత్రి 8-30 లకు రోహిణీ బృందంచే కురుక్షేత్రం బుర్రకథ చెప్పబడుతుంది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ క్రమ జీవితానందమును మరియు యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. శ్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, మార్చి 31

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు రకం	60-8-0 61-8-0
నెంబర్ వన్	62-12-0 65-0-0
సాంబా పాలు	
కొత్తసాంబర్లు	66-0-0 73-0-0
నూకలు	95-0-0 45-0-0
కరంగల్ సాం. పా॥	68-0-0 89-0-0
కందులుపెద్దవి కొ॥	52-0-0 53-0-0
కందులుచిన్నవికొ॥	45-0-0 48-0-0
మినుములు	51-0-0 53-0-0
సెనగలు	43-0-0 45-0-0
బెల్లం	52-0-0 62-0-0
పెసళ్ళు కొ॥	47-0-0 50-0-0
తెల్లజొన్నలు	45-0-0 46-8-0
పచ్చజొన్నలు	40-0-0 43-0-0
మిరపకాయలు	180-0-0 240-0-0
పసుపు	96-0-0 98-0-0
ఉల్లిగడ్డ కొ॥	9-0-0 14-8-0
చింతపండు కొ॥	80-0-0 90-0-0
నల్లవులువలు	87-0-0 97-8-0
తెల్లనువ్వులు	97-0-0 110-0-0
సజ్జలు	41-0-0 43-8-0
పెద్ద కందిపప్పు	74-0-0 75-0-0
చిన్న కందిపప్పు	64-0-0 66-0-0
సెనగపప్పు	52-0-0 53-0-0
పెసరపప్పు	64-0-0 69-0-0
మినుప పప్పు	70-0-0 71-0-0

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 2 శనివారం

ఉ॥ 6-30 సుప్రభాత్, (ఎ.కి), 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 లలిత్‌సంగీత్: నేతి శ్రీనివాసశర్మ 1-45 విరామ సంగీతం (కి). 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు (విజయవాడ నుండి రిలే) 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 ఘజల్ (ఎ.కి), 7-30 విజయవాడ వలె 7-40 ప్రసంగము (హిందీ). 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 ఆంగ్లములో ప్రసంగం 8-15 శంకర్: సితార్ 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విరామసంగీతం (కి), 8-45 ఖ్వాజా మహమూద్ బేగ్, ఎ. మాత్యూస్: 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

428.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-20 హైద్రాబాద్ ఎ వలె 3-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7 40 ఆర్. బాలసరస్వతి: లలిత్‌సంగీత్ (ఎ.కి), 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 చెప్పేవిటాడు, నాటిక రచన: మునిమాణిక్యం నరసింహారావు 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్యసంగీతం 6-40 భక్తిరంజని: అన్నమాచార్య సంకీర్తనలు 7-00 తె-వా, 7-15 టి. ఎల్. ప్రసూనాంబ 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే) 1-00 "వనితావాణి" ఋతుసంహారము (కాళిదాస) శ్లోక పఠనము, ఎస్, గోపాలరత్నం, నాచికేత, ప్రసంగము పి. భానుమతి, బాలవిహార్, కాశ్మీరులో వసంతం, ప్రసంగము, మంగళం: ఇందీవరాక్షికి 1-30 గాత్ర సంగీతం 1-50 తె-వా, 2-00 సంగీతశిక్షణ (పిల్లలకు), చిలుక పలుకులు, 2-20 బొమ్మరిల్లు, రారండి, రారండి తపాలా సంచి మనమహాకవులు: నన్నయ రూప కము, మనపాట, సెలవు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పుస్తకసమీక్ష, విశ్రీ రామావధాని 7-45 ఫిల్మ్‌సంగీతం, 8-00 టి ఎల్. ప్రసూనాంబ 8-30 (ఢిల్లీనుండి రిలే). 8-4 లలిత సంగీతం 9-00 అం-వా, 9-15 హైద్రాబాద్ వలె 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

ఆముదాలు	71-0-0 72-12-0
లంకపిండి	46-0-0 47-0-0
ఇలాతికాయ చిం॥	72-0-0 73-8-0
యెర్రి నువ్వులు	98-0-0 102-0-0
యెర్రి బొబ్బర్లు	49-0-0 53-0-0
(12 శేర్ల మణుగు)	
అల్లం	9-0-0 9-8-0
యెల్లిగడ్డ	4-0-0 7-0-0
పల్కునూనె	19-4-0
అలుగడ్డ	3-8-0 4-0-0

ఈప్రకారం ఈ రోజు అయినధరలు వ్రాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

ఒంగోలువద్ద పశువైద్య కళాశాలకై అభ్యర్థన

టంగుటూరులో ఒంగోలుజాతి పశుప్రదర్శనకు ప్లానింగ్‌మంత్రి ప్రారంభోత్సవం

ఒంగోలు, మార్చి 31

గుంటూరు జిల్లా, ఒంగోలు జాతి పశుప్రదర్శనములు, ఒంగోలు పంచాయతీ సమితి మేళా ఉత్సవములు, టంగుటూరు మండల కీలక గ్రామప్రదర్శనములు గత ఆదివారంనాడు టంగుటూరు గ్రామములో ఆంధ్ర ప్రదేశ్ స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిచే ప్రారంభింప బడెను. ఈ సందర్భమున యేర్పాటుచేయబడిన బహిరంగసభకు జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించిరి. శ్రీ పమిడికోటయ్య సన్మానపత్రముసమర్పించిరి

శ్రీ తాటిపర్తి చక్రారెడ్డి (కార్యదర్శి) తమ కార్యదర్శి నివేదిక సమర్పించుచూ ఎన్నోసంవత్సరములనుంచి ఒంగోలుపట్టణములో జరుగుచున్న ఈ పశుప్రదర్శనములు యీ సంవత్సరము టంగుటూరుగ్రామములో ఒంగోలులోగల నీటి కరువు మూలమున ఏర్పాటు చేయబడినదని పేర్కొన్నారు.

ఒంగోలుజాతి పశువులు క్రమముగా క్షీణించుచున్నవనీ, ముఖ్యముగా ఆవులు, పెయ్యలు మద్రాసుకు ఎగుమతి చేయబడుచున్నవనీ, అందులకు ప్రతి సంతకూ వేల సంఖ్యలో వచ్చు పశువులు యీసారి కేవలము రెండు వందలలోపులో వచ్చినవనియూ, ఈ విధముగా క్షీణించకుండుటకు ప్రభుత్వము తగుశ్రద్ధ తీసికొనవలెననియూ ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ పశువర్ధన శాఖ డిప్యూటి డైరెక్టరు, శ్రీ దేవదానము మాట్లాడుచూ, ఒంగోలుజాతిపశువులు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవనియూ, ఒంగోలు ఆబోతుకు సర్వ ప్రథమబహుమతి వచ్చుటయే నిదర్శనమనియూ తెప్పిరి.

శ్రీ రొండా నారపరెడ్డి (పార్లమెంటు సభ్యులు) మాట్లాడుచూ, ప్రపంచ ఖ్యాతిపొందిన ఒంగోలుజాతి పశువుల అభివృద్ధికి ప్రభుత్వమువారు యింతవరకునూ ఏవిధమైన ప్రోత్సాహము యివ్వలేదనియూ, విజయవాడలో పాలపొడి కేంద్ర స్థాపన వలన ఒంగోలు జాతిపశువుల అభివృద్ధి జరుగదనియూ, శాముచాలాకాలమునుండి పశువైద్య కళాశాల కావలెనని చేసిన అందోళనకు ఫలితమేమీ లేదనియూ, వీటన్నిటినీ తగు ప్రత్యేక శ్రద్ధతో సఫలము చేయవలసినదిగా కోరిరి

తదుపరి మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారుమాట్లాడుచూ, ప్రపంచ ప్రసిద్ధిపొందిన ఒంగోలు ఆబోతును 36 వేల రూపాయలకడిగిననూ, అమ్ముటకు యిష్టపడని, చానియజమాని శ్రీ పోలవరపు హనుమయ్య శ్రద్ధా, భక్తులనుకొనియాడిరి.

1963 నాటికి 440 పంచాయతీ సమితులు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడగలవనియూ, ప్రతిసమితిలోనూ ఒక పశువైద్యుడు, మరొకశాఖాధికారి వుండగలరనియూ, ప్రతిసమితివారునూ, ఒంగోలు జాతిపశువులను ఖరీదుచేయుచున్నందున, యిదిబాగా పెంపొందగలదనియూ, క్షీణించుటకు ఏలాటి అస్కారము లేదనియూ అనిరి.

గ్రామకరణము వందనసమర్పణతో సభముగిసెను. (మా. వి.)

జమ్మికుంట మునిసిపాలిటీ

హైద్రాబాదు, మార్చి 31

కరీంనగరంజిల్లా జమ్మికుంట టౌన్ మునిసిపాలిటీకి ఈ దిగువ వారు ఎన్నికయినారు. శ్రీయుతులు పరమేశ్వరీ చాన్, సిరిమల్ల మల్లేశం, ఈట చంద్రమౌళి, వొల్లాల రాజేశం, దిడ్డదామోదర్, అర్రంరాజు కిషన్‌రాజు, జె. మల్లయ్య, పత్తిభగవాన్ రెడ్డి, జక్కెవెంకటిగాడు, పల్కాల సత్యనారాయణ రెడ్డి.

ఆఫ్రికన్‌లపై పోలీసుల దాడి

కేప్‌టౌన్, మార్చి 31

యిక్కడికి సమీపంలోగల సోమ్‌సెట్ వెస్టులో పోలీసులను త్రోసుకొని ముందుకు వెళ్లదలచిన ఆఫ్రికన్‌లను తుపాకి మడమలతో కొట్టారు. పోలీసులు గాలిలో కాల్చిఆఫ్రికనుల చెదరగొట్ట ప్రయత్నించారు. పోలీసులు చేసిన దాడిలో ఇద్దరు ఆఫ్రికనులకు గాయాలు తగిలినవి.

పంచాయతీ సమితుల నిర్వహణపై విలేఖరుల అభిప్రాయాలు

మూడు నెలల కొకసారి స్వేచ్ఛగా ప్రకటించే అవకాశం

ఒంగోలు, మార్చి 31

ఒంగోలు పట్టణ పత్రికా విలేఖరులు సమర్పించిన మెమొరాండమునకు జవాబుగా శ్రీ పిడతల రంగారెడ్డి గారు 3 నెలలకొక పర్యాయము విలేఖరులు తమ యిష్టమువచ్చిన పంచాయతీ సమితులను తీలకించి, దానిలోని మంచి చెడులను స్వేచ్ఛగా ప్రకటించండి అని చెప్పిరి. అందులకు తగు ఉత్తర్వులు త్వరలో జారీకాగలవని గూడా చెప్పిరి.

నీటి కరువును గూర్చి విపులీకరణ

శ్రీ వరదా నారాయణరావు (మునిసిపల్ చైర్మన్) మంత్రితో ఒంగోలులోగల నీటి యిబ్బందిని, తాత్కాలిక సహాయ అవసరమును గూర్చి చెప్పిరి.

శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుచూ, నాగార్జునసాగర్ వద్ద 8,000 గాలన్లు నీరు తీసుకొని రాగల టాంకరు ఖాళీగా నున్నదనియు, ఆ టాంకరు యిక్కడ వుపయోగించినచో, ఎండకాలము గడిచిపోవుటయే గాక, ఖర్చు తక్కువ కాగలదనిరి.

శ్రీ రొండా నారపరెడ్డి రక్షణ శాఖా మంత్రికి రాష్ట్రప్రభుత్వమునకు మునిసిపాలిటికి మధ్య నడచుచున్న ఉత్తర ప్రత్యుత్తరములను గురించి వివరముగా చెప్పిరి.

అనంతరము శ్రీ రంగారెడ్డి రంగారావు చెరువు కరువుబావి, మరికొన్ని ఇతర బావులుజారి అవిపూర్తిగాఎండిపోయినందున ఆశ్చర్యపడిరి.

ఒంగోలు వృషభానికి సన్మానం

ఇటీవలనే క్రొత్తఢిల్లీలో జరిగిన ప్రపంచ వ్యవసాయ పశు ప్రదర్శనములో ఒంగోలు జాతి ఆబోతుకు (కరవది) సర్వోత్తమ స్థానము లభించెను. ఆ ఆబోతుకు టంగుటూరి పశువుల సంతవారు సన్మానము చేసిరి.

మంత్రి శ్రీ రంగారెడ్డి ఆబోతు మెడలో పుష్పమాల వేసిరి. పశువుల సంత సంఘమువారు ఆబోతు యజమాని శ్రీ పోలవరపు హనుమయ్యకు సన్మాన పత్రము సమర్పించి, వెండి మీడ్లను బహూకరించిరి.

గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవము

టంగుటూరు గ్రామములో నూతనముగా నిర్మింపబడిన పంచాయతీ బోర్డు భవనమునకు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవము కూడా జరిపిరి.

పంచాయతీ తరపున మంత్రికి సన్మాన పత్రము సమర్పింపబడెను. ఈ సభకు కూడా శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించిరి.

సన్మాన పత్రమునకు సమాధానముగా శ్రీ రంగారెడ్డిగారు, పంచాయతీ సమితులకు ఎక్కువ అధికారములు, ఆదాయము వచ్చు మార్గము కల్పించితిమనియు వీలైనంత త్వరలో ఉన్నత పాఠశాలలన్నీ హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా చేయబడగలవనియు, మీ జిల్లా పరిషత్తు ద్వారా మీ హైస్కూలు గూడ మార్పుచేయించుటకు ప్రయత్నించవలసినదనియు, విద్యుచ్ఛక్తి వగైరాల విషయము ప్రయత్నించగలమనియు చెప్పిరి.

శ్రీ రొండా నారపరెడ్డి (పార్లమెంటు సభ్యులు) వందన సమర్పణతో సభ ముగిసినది. (ప్ర. వి.)

అణ్వాయుధ ప్రయోగాల నిషేధం

బ్రిటన్-అమెరికాల ప్రతిపాదన

జెనివా, మార్చి 31

చిన్నపాటి భూగర్భ అణుప్రయోగాల నిషేధానికి స్వల్పకాలిక పథకాన్నొకటి రష్యాకు బ్రిటన్ యునైటెడ్ స్టేట్స్‌లు సూచించ నున్నట్టు నమ్మకముగా తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనా వివరాల ఈరెండు దేశాల ప్రతినిధి వర్గాలు ఇక్కడ పరిశీలిస్తున్నాయి.

హైద్రాబాదునుండి త్రివేణిపత్రిక

హైద్రాబాదు, మార్చి 30

మచిలీ పట్టణంనుండి ఇంగ్లీషులో మూడునెలల కోమారు ప్రచురింపబడే త్రివేణిపత్రిక ఇకనుండి హైద్రాబాదు నగరం నుండి వెలువడుతుంది. దీని సంపాదకులు కె. రామకోటీశ్వరరావు జులైలో హైద్రాబాదునుండి ఈపత్రిక తొలిసంచిక ప్రచురింప బడుతుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు ప్రకటన (తిరిగి పిలుచుట)

పబ్లిక్ వర్క్సు శాఖ కంట్రాక్టర్ల వద్ద నుండియు మరియు సుప్రసిద్ధ సంస్థలనుండి ఈ క్రింద ఉదహరించిన పనికి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తము వుజ్జాయింపు	కంట్రాక్టు విధము	ప్రథమ ధరావతు డొమ్ము	పని పూర్తి చేయు కాలము	టెండరు పత్రముల యొక్క ధర అమ్మకపు పన్నుతో సహా
(1)	హైద్రాబాదు నగరములో పీర్ ఆలం చెరువువద్ద నిర్మాణములో నున్న ఆంధ్రప్రదేశ్ జంతుప్రదర్శనశాల యొక్క తోటలో రోడ్లను నిర్మించుటకు మరియు కంకర పనితో పూర్తి చేయుటకు	రూ. 1,40,150.00	పీసు వర్కు- కే. 2	రూ. 3,504.00	10 నెలలు	రూ. న. పై. 12. 24

(1) టెండర్లను తేది 30 ఏప్రిల్ 1960 న మధ్యాహ్నం 3-30 గంటల వరకు తీసుకొనబడును మరియు అదే రోజున మధ్యాహ్నం 4-00 గంటలకు దిగువసంతకము చేసిన అధికారిచే విప్పబడును.
(2) టెండరుపత్రములు, షెడ్యూలురేట్లు స్పెసిఫికేషనులతో కార్యాలయము పనిచేయు సమయములయందు రి. 18-4 1960 నుంచి 27-4-1960 వరకు. పై పేర్కొన్న ధరకు అమ్మబడును.
(3) ఆదాయపు పన్నును పూర్తిగా కట్టినట్లు పథకమును అందజేయగల కంట్రాక్టర్లకే టెండర్లను పై పనికి పంపగల అర్హత కలదు.
(4) పై పనిని ఎం. డి. ఎస్. ఎస్; పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను
(5) ఒప్పందం పత్రముపై సంతకముచేసిన తేదీనుండి పది నెలలలోగా పనినంతా పూర్తి చేయవలెను. (ఒప్పందం తేదీని మార్కెటు తీసుకున్న తేదీగా పరిగణింపబడును.)
(6) ప్రథమ ధరావతు డొమ్మును మొత్తం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్పెషల్ డివిజన్ నం॥ 1. హైద్రాబాదు వారిపేర డ్రాఫ్టులో జమకట్టవలెను.

(సం.) టి. పి ర్నాధరాయి,
సూపరింటెండింగు యింజనీరు పబ్లిక్ వర్క్సు శాఖ
హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైద్రాబాదు.

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదూ?

అయితే, సకాలములో చెల్లించండి.

డబ్బుతో కూడా ప్రీమియం నోటీసు జతపరచండి. ప్రీమియం నోటీసు మీకు అందకపోతే దాని కోసం మీరు ఆగవద్దు. ఈ క్రింది వివరాలు తెలుపుతూ వెంటనే ప్రీమియం చెల్లించండి:

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- పట్టా వారీ చేసిన కార్యాలయము
- చెల్లించు విధము — మానవారీ/త్రైమాసికము/అర్ధ సం॥రం/సాలీనా

జీవిత భీమా — మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ కలుగుతుంది

asp/LIC/as 14 TEL

8 వ సంయుక్త వారం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కులదైవం

(హైద్రాబాద్‌లో నిర్మించబడినది)

దీపక్ మహల్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

(Trupix) — నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

మాతృ ప్రేమ వైశిష్ట్యాన్ని చాటే సాంఘిక చిత్రం.

శారదా ప్రొడక్షన్స్ వారి

మాకే అన్యాయం

(వయోజనులకు మాత్రమే)

సత్యజయ వంత్, అజిత్, లలితాపవర్, ఆగా, కమ్మో, నిరంజన్ శర్మ.

నిర్మాత, దర్శకత్వం: ధీరూభాయి దేశాయి.

సంగీతం: సర్దార్ మల్లిక్

ప్యాలెస్ ? ? ? హైద్రాబాదు. సికింద్రాబాదు.

3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

తదుపరి మార్పు: లిబర్టి - నాందేడ్. (జనరల్ ఫిలిం ఏజన్సీస్ విడుదల)

(Trupix)

24 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.

రీగల్ శ్రీసాయి టాకీస్ ప్రేమ్
హైద్రాబాదు. బొల్లారం. నల్గొండ.

(Nima) ఆటలు: 3-15, 6-00 మరియు 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

మహబూబ్ ప్రొడక్షన్స్ వారి:

టెక్నికలర్‌లో ఆన్ (హిందీ)

(నూతన ప్రింటు)

★ AAN ★

TECHNICOLOR

తా॥ దిలీప్‌కుమార్, నాదిరా, నిమ్మి, ప్రేమ్‌నాథ్, మురాద్, ముక్రి.

సంగీతం: నౌషాద్.

అజంతా - సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

(Nima) — మూవీస్ (ప్రై) లిమిటెడ్ విడుదల.

2 వ వారం!

పద్మిని పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన

(గేవాకలర్‌లో) (తెలుగు)

నటినటులు: శివాజీగణేశన్, జెమినీగణేశన్, యస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి మొ॥

సుభాష్ ముషీరాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

— శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

16 వ సంయుక్త వారం!

ప్రేక్షకులమన్ననల నందుకొనుచున్న బి. ఆర్. ఛోప్రా వారి మరపురాని మహత్తర చిత్రము.

బి. ఆర్. ఫిలిమ్స్

ధూల్ కా ఫూల్

(హిందీ)

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, నందా, మన్‌మోహన్‌కృష్ణ, లీలాచిట్నీస్, దేవిరాని & సుశీల్ కుమార్.

దర్శకత్వం: యాష్ ఛోప్రా. సంగీతం: ఎస్. దత్తా.

దిల్‌షాద్ హైద్రాబాద్. ప్యారడైజ్ (ఎయిర్-కండిషన్డ్) సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-15, మరియు 9-30 గం॥

3 వ వారము: దీపక్ - లాతూర్

మరియు లక్ష్మి- నాందెడ్.

మూవీస్ (ప్రై) లిమిటెడ్ విడుదల.

4 వ సంయుక్త వారం:

పృథ్వీరాజ్‌వల్ల మహమద్ ఘోరి పొందిన అనేకములైన అపజయములను తెలుపు చిత్రం.

దినేష్ ఫిలిమ్స్

సామ్రాట్ పృథ్వీరాజ్‌చౌహాన్

రాణి సంయుక్తగాథ) (హిందీ)

నటీనటులు: జైరాజ్, అనితాగుహ, ఉల్హాస్, సప్రూ, బి. ఎమ్. వ్యాస్, హేమాదీక్షిత్, సుందర్, షీలావాజ్‌మరియు చాంద్ ఉస్మాని.

రాయల్ - హైద్రాబాదు క్రిష్ణా - హైద్రాబాదు

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

[Trupix] — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

మూడో ప్రణాళికలో లఘు పరిశ్రమలకు 11 న్నర కోట్లు

సలహాసంఘ సమావేశంలో మంత్రి శ్రీ లక్ష్మణ్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల సలహాసంఘ ద్వితీయ సమావేశాన్ని మార్చి 25వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభించారు. లఘుపరిశ్రమలు, ఎక్సైజు శాఖల మంత్రి, సలహాసంఘాధ్యక్షుడు అయిన శ్రీ కొండా లక్ష్మణ్, దేశ ఆర్థిక విధానములో లఘుపరిశ్రమలు వహించవలసిన ముఖ్యపాత్రనుగురించి సూచించి, తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఇందుకుగాను రు. 11 8 కోట్లు ప్రతిపాదించబడ్డాయనీ, పై పేటు రంగమునుంచికూడ తగిన పెట్టుబడి వుండాలనీ అన్నారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి మన రాష్ట్రము పారిశ్రామికముగా ఎంత వెనుకబడి వున్నదీ, దేశములో పరిశ్రమల అభివృద్ధి విషయములో ప్రాంతీయ సామ్యత పోషించబడటము లేదని అన్నారు. ద్వితీయ ప్రణాళికలో పరిశ్రమలు, రైల్వేలకు మొత్తము రు. 270 లక్షలు పెట్టుబడి పెట్టినప్పటికీ, ఎంతో ఖనిజ సంపద గలిగి, దేశములోకి 4వ పెద్ద రాష్ట్రమయిన ఆంధ్రప్రదేశ్ లో ఖర్చుచేసింది- అతి స్వల్పము మాత్రమేనన్నారు. అయినప్పటికీ కనీసం తృతీయ ప్రణాళికలోనయినా మన రాష్ట్రములో చిన్న ఉక్కు కర్మాగారముతోపాటు కొన్ని భారీపరిశ్రమలను కేంద్రప్రభుత్వము నెలకొల్పుతుందన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. వ్యవసాయ రాష్ట్రమయిన పంజాబు చిన్న పరిశ్రమల అభివృద్ధిలో బాగ ముందంజ వేసిందనీ, ఆంధ్రప్రదేశ్ కూడ పంజాబును అనుకరించటానికి ప్రయత్నించాలనీ అన్నారు.

సమావేశాన్ని ప్రారంభించటానికి అంగీకరించినందుకు- ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలుపుతూ పరిశ్రమల డైరెక్టరు, రాష్ట్ర ఆర్థిక సంపదను అన్ని రంగాలలో సాధించాలంటే పారిశ్రామికాభివృద్ధికి ఇవ్వవలసిన అత్యధిక ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్పారు. తరువాత సలహా సంఘము రాష్ట్రములో చిన్న పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలను పరిశీలించింది.

14 వ సంయుక్త వారం

కరెన్సీ (నాణెముల) నోట్లు ముక్కలు ముక్కలుగా చించివేయబడినవి. బ్లాక్ మార్కెట్ దారులతో ఒక బాలిక చూపిన ధైర్య సాహసములు.

నవకేతన్ వారి

కాలాబజార్

డా॥ దేవానంద్, వహీదారెహమాన్

లిబర్టీ హైదరాబాద్. కమల్ హైదరాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

(Nima)

4 వ సంయుక్త వారము

మంచి వినోదకరమైన కుటుంబ చిత్రం.

పుష్పా పిక్చర్సు వారి:

పహిలీరాత్

నాగయ్య, మోహన్ బాబ్ మోడి, లలితాపవార్, సుధేష్ కుమార్, నంద, రెహమాన్, జీవన్, లీలా కాశ్మీరీ, జానీవాకర్.

దర్శకత్వం:-

పి. యల్. సంతోష్.

సంగీతం:-

ర వి.

ప్రభాత్

హైద్రాబాద్.

అలంకార్

సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

నాగార్జునకొండ వద్ద త్రివ్వకాలు

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 31

నాగార్జునకొండవద్ద సాగిన త్రివ్వకాలలో ప్రాచీన శిలాయుగం నాటి శిలలూ, నవీనశిలాయుగం నాటిశిలలూ, చిన్న శిలలూ రాశులుగుళ్ళూ దొరికాయని శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఉపమంత్రి, డాక్టర్ ఎం. ఎం. దాస్ లోకసభలో శ్రీ ఎస్. ఆర్. ముని స్వామి, శ్రీ డి.సి.శర్మ, శ్రీమధుసూదనరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

చరిత్ర ప్రారంభ యుగం నాటివస్తువులు కూడా దొరికాయనీ, అందులో భారీ కుడ్యచిత్రాలూ, నాణెములూ, శిల్పాలూ, శాసనాలూ మొదలైనవి వున్నాయనీ అవి క్రీస్తు శకంలో తొలి శతాబ్దాల నాటివని కూడా ఆయన తెలియజేశారు.

నాగార్జున కొండపైన నిర్మిస్తున్న మ్యూజియములో వీటిని ప్రదర్శిస్తారని కూడా డాక్టర్ దాస్ తన సమాధానంలో తెలియజేశారు.

సాహిత్య రచనాలయాల స్థాపన

బాల సాహిత్య రచనలో రచయితలకు శిక్షణ యివ్వడానికిగాను సాహిత్య రచనాలయాలను స్థాపించే నిమిత్తం 10 రాష్ట్రాలకు 1955-56 నుంచి ఆర్థిక సహాయం చేయబడినదనీ,

చీఫ్ జస్టిస్ (మీర్ మజ్లిస్) హైకోర్టు (రిపైర్డు) అభిప్రాయము

నేను డా॥ ఎస్. ఎం. లుఖ్మాన్ గారిని గురించి తరుచుగా దినపత్రికలలో చదువుచుండుటయేగాక శ్రీ అసదుల్లా రిపైర్డు మున్సిఫ్ మేజస్ట్రేట్ గారినుండి వినుచుంటిని మరియు నాకండ్ల పరీక్ష చేయించిన తర్వాత నమ్మకకలిగినది. ఒక కంటి అద్దముల జోడుగూడ చేయించితిని. నమ్మదగిన దనుటకు సందేహములేదు. డాక్టర్ లుఖ్మాన్ గారు ప్రతి పనిని నిశితదృష్టితో పరికించి బహు జాగ్రత్తగా నిర్వహించును. ప్రతి వారి అనుమానమును తగు జవాబుతో పోగొట్టును. వీరు పనిలో నిమగ్నమై యుండుటవల్ల నేను చాలసేపు వీరి పోరూం.

జనతా ఆఫ్టీషియన్స్

నిజాంపాహిరోడ్ లో గడుపుట తటస్థించినది. పని పూర్తియగు వరకు తన విశ్రాంతిని కూడ లక్ష్యపెట్టరు ఇదే సుగుణము వారి విజయమునకు కారణము. ఇదే మాదిరి దిన దినము విజయ పరంపర దేశీయ అభివృద్ధి కలుగజేయుటకు భగవంతుని ప్రార్థిస్తున్నాను.

(సం)

తేది. 6-2-57.

ఉస్మాన్ గంజ్ ప్రాంతంలో దుకాణాలు వాణిజ్య సంస్థల చట్టం అమలు

హైద్రాబాద్, మార్చి 30

హైద్రాబాదు నగరంలోని ప్రధాన ధాన్యవ్యాపార కేంద్రమైన ఉస్మాన్ గంజిలో 2 వేలమంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరికి పావువాణిజ్య సంస్థల చట్టం సక్రమంగా అనువర్తింపజేయబడటంలేదని యజమానులు సెలవులు యివ్వకుండా రోజుకు 10 నుండి 12 గంటలు పనితీసుకుంటున్నారని ఈ కారణాన గుమాస్తాల ఆరోగ్యం చెడిపోతున్నదని హైదరాబాదు గుమాస్తా సంఘ అధ్యక్షులు తెలుపుతున్నారు.

కొత్తగా అక్షరాస్యులైన వారికి పనికి వచ్చే గ్రంథాల రచనలో గ్రంథకర్తలకు శిక్షణ ఇవ్వడానికి రచనాలయాల స్థాపనకు 10 రాష్ట్రాలూ, ఒక యూనియను ప్రాంతానికి ధనసహాయం చేయబడినదనీ, 1959-60 లో 39 మంది అధ్యాపకులకు అట్టి శిక్షణ యివ్వబడిందనీ కేంద్రవిద్యామంత్రి, డాక్టర్ కె.ఎల్. శ్రీ మాలి, లోకసభలో శ్రీ వంగార్కర్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

హిందీ బోధన

హిందీ బోధన పథకం క్రింద మూడవ తరగతి, అంతకుపై తరగతులకు చెందిన ప్రభుత్వోద్యోగులు 62,706 మంది హిందీ తరగతులకు హాజరైనారనీ, నగదు బహుమానాలు యివ్వబడ్డాయనీ. హిందీ నేర్చుకున్న వారి సర్వీసు పుస్తకాలలో ఆవిషయం ఉదాహరించబడినదనీ, కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి, శ్రీ బి. ఎన్. దాతార్ లోకసభలో శ్రీ విభూతి మిశ్ర ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు.

రాష్ట్రంలో నిరుటికన్న ఒక్క శాతం వరిపంట హెచ్చు

హైద్రాబాద్, మార్చి 31

తుదిఅంచనా నివేదికనుబట్టి రాష్ట్రములో 1959-60లో వరి 72,673 ఎకరాల విస్తీర్ణంలో వేసినట్టు తెలుస్తూంది. గత సంవత్సరపు విస్తీర్ణం 72,373 ఎకరాలు. నిరుటిమీద యీ యేడు విస్తీర్ణం 1 శాతం ఎక్కువన్నమాట. గత 5 సంవత్సరాలకు సగటున చూస్తే యీ పంట విస్తీర్ణం 63,904 ఎకరాలు అంటే యీసంవత్సరం పంట 14శాతం ఎక్కువ.

శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, కృష్ణా, అనంతపురం, చిత్తూరు, నల్లగొండజిల్లాలలో నిరుటికంటె తక్కువ విస్తీర్ణంలో వేయబడగా, తూర్పు గోదావరి, మహబూబునగరం జిల్లాలలో అదే విస్తీర్ణంలోనూ, మిగతా జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలోనూ వేయబడింది. మొత్తంమీద పైరు పరిస్థితి చాలవరకు సంతృప్తికరంగా వున్నట్టు తెలుస్తోంది కడప, నెల్లూరు, హైదరాబాదు జిల్లాలలో వర్షాలు ఆలస్యంగా పడటంవల్ల నాట్లు సకాలంలో వేయబడలేదు.

1959-60 నిర్వహించిన కోత పరిశోధనల ఫలితంగా రాష్ట్రం మొత్తములో దీని ఉత్పత్తి 36,142 టన్నులు వుంటుందని అంచనా కట్టబడింది. నిరుటి ఉత్పత్తి 36,555 టన్నులు. అంటే 1 శాతం తక్కువ. గత ఐదు సంవత్సరాల ఉత్పత్తి సగటున చూస్తే 29,536 టన్నులు. దీన్నిబట్టయితే ఈ యేటి ఉత్పత్తి 22 శాతం ఎక్కువ.

లక్షన్నర ఖర్చుతో యాదగిరి గుట్టపైకి మోటారు రోడ్డు

యాదగిరిగుట్ట: మార్చి 31

కేంద్ర ప్రభుత్వంనుండి లక్ష రూపాయిలు, దేవస్థాన నిర్వాహక కమిటీ నుండి యాభై వేల రూపాయలు వ్యయపరుస్తూ గట్టుపైకి వెళ్ళేందుకు మోటారు రోడ్డు నిర్మాణకార్యక్రమం అనతికాలంలో ప్రారంభించబడుతుందని ఇందుకై కొండల్లు తెరువబడినాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ వై. బసవయ్య తెలియబరిచారు.

ఆంధ్రప్రదేశ్ రక్షణ శాఖవారి ఆధ్వర్యంలో గట్టుపైన బాట్ పోస్టు పోలీస్ క్వార్టర్సుల నిర్మాణం కూడా హోంశాఖ ఆలోచనలో వున్నట్లు అదికూడా అనతికాలంలోనే నిర్మాణం జరిగే ఏర్పాట్లు జరుగుతాయని తాము ఆశిస్తున్నట్లు శ్రీ బసవయ్య అన్నారు.

సంవత్సరాది నుండి యాదగిరిగుట్ట మీద శ్రీ రామనవమి ఉత్సవాలు ప్రారంభమైనవి. ఉగాదినాడు దాదాపు మూడువేలపైచిలుకు భక్తులు స్వామినన్నిధికి విచ్చేసి అర్చనాదికాలు జరిపారు.

సాయంత్రం స్వామివారినిపల్లకీలో వేంచేపు చేసి మంటపానికి తీసుకవెళ్ళారు. అచట పంచాంగ శ్రవణం జరిగింది. భక్తులకు తీర్థప్రసాదాలు ఇవ్వబడినవి. (మా. వి.)

పోలీస్ కమిషనరు ఇంట దొంగిలింపబడినసామాను పట్టుబడి

హైద్రాబాద్, మార్చి 31

నగర పోలీస్ కమిషనర్ ఇంట ఈ మధ్య జరిగిన దొంగతనం సందర్భంగా పోలీసులు గాలించి పోయిన విస్తోళ్ళ మందుగుండు సామాగ్రి తదితర వస్తువుల దొరికించుకొన్నారని తెలుస్తున్నది.

శ్రీ పి. మునిరెడ్డి

తిరుపతి, మార్చి 31

తిరుపతి టౌన్ మున్సిపాల్టీఅధ్యక్షుడుగా శ్రీ పి.మునిరెడ్డి ఎన్నికయ్యారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 31

ప్రారంభము	32	54
ముగింపు	32	60

సెంట్రల్ రైల్వే నోటీసు

1960 సం॥ ఏప్రిల్ 1వ తేదీ నుండి వస్తువులు మరియు బొగ్గు బరువులమీద స్థానిక బుకింగ్ మరియు త్రూబుకింగ్ లోను రూపాయకు 5 (ఐదు) నయాపైసలు వరివూర్తి కొరకు అధికముగా ఛార్జిచేయబడును.

మ్యాంగనీసు మరియు ఇనుము లోహములు, మిలిటరీ ట్రాఫిక్, రైల్వే వస్తువులు అండ్ బైర్సు, మరియు పోస్టల్ ట్రాఫిక్ వస్తువులు కొన్ని ప్రత్యేక నిబంధనలు పెరవేర్చిన పిదప పై పన్ను నుండి మినహాయింపబడును.

పైన చెప్పబడిన అధికపు ఛార్జి ఈ క్రింద తెలుపబడిన ఛార్జీలమీద విధింపబడదు.

1. బాట్ ఏజెన్సీ ఛార్జీలు.
2. సిటీ బుకింగ్ ఆఫీసు ఏజన్సీ ఛార్జీలు.
3. విలువమీద పర్సెన్ టేజ్ ఛార్జి.
4. డెమరేజ్.
5. రేవు సుంకము.
6. బరువులను ఎత్తిదింపెడు యంత్రపు ఛార్జీలు.
7. బొగ్గు మరియు కోక్ మీద కేంద్ర ప్రభుత్వపు సెస్సులమీద.
8. పోర్టుట్రస్టు లేక హార్బర్ రైల్వేలమీద విధించబడు స్థానిక ఛార్జీలు.
9. ఐ. ఆర్. సి. ఏ. గుడ్స్ ట్రాఫిక్ పార్టు 1, నె 30, యొక్క 28 సూత్రము ప్రకారము ఎత్తుడు మరియు దింపుడు ఛార్జీలు.

భుక్తి బిహార్ లైట్ రైల్వే, డెహ్రి రోటాస్ లైట్ రైల్వే మరియు పోర్టు ట్రస్టు రైల్వేలు మినహా మిగతా గవర్నమెంటు కాని అన్ని రైల్వేలమీద కూడ పై ఛార్జి విధించబడును.

మిగతా వివరములు సంబంధించిన స్టేషన్ మాస్టర్లనుండి గాని లేక చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే వి. టి. బాంబేవారి కార్యాలయమునుండిగాని పొందగలరు.

(మొదటి పేజీ తరువాయి)

స్పీకర్ శ్రీ అయ్యంగార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక విలువలు, సైతికచట్టానికే యీప్రపంచంలో చివరకు విజయంలభించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నాసర్ కు అంతకు ముందు స్వాగతంచెబుతూ, అరబ్ దేశాలన్నీ కలసి ఫెడరేషన్ గా ఏర్పడడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ అవతరణ తొలిమెట్టన్నారు.

నెహ్రూ-నాసర్ చర్చలు

నెహ్రూ-నాసర్ లు నిన్నప్రారంభించిన చర్చల్ని నేడుకూడ కొనసాగించారు నేడు 2న్నర గంటలపాటు చర్చలు కొనసాగినవి. రాష్ట్రపతి భవనంలోనే యిద్దరు కలసి మధ్యాహ్నం భోజనంచేశారు. అరబ్ రిపబ్లిక్ మంత్రులు ఫౌజి, సత్రీలు, కైరోలో భారతరాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ, విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎస్. దత్ చర్చలలో పాల్గొన్నారు. చర్చలుముగిసినవి.

మేలో జరిగే శిఖరాగ్రసమావేశం అల్జీరియాపరిస్థితి, సహారాలో ఫ్రెంచి అణుప్రయోగాలు, దక్షిణాఫ్రికా వర్ణవిచక్షణ, మధ్యప్రాచ్యంలో పరిణామాలు, భారత-చైనా సరిహద్దు వివాదాలను గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

తటస్థ విధానంపట్ల ఉభయ నాయకులూ విశ్వాసాన్ని వెలిబుచ్చారు. భారతదేశ అభివృద్ధికృషికి నాసర్ తన హర్షాన్ని ప్రకటించారు. అది తమకు ఆదర్శప్రాయం కాగలదన్నారు.

నాసర్ పర్యటన పూర్తయిన తరువాత ఉభయ నాయకుల సంయుక్త ప్రకటన వెలువడుతుంది. నాసర్ నేటిరాత్రి రైలులో అలీఘర్ కు బయలుదేరారు. అలీఘర్ విశ్వవిద్యాలయం రేపు ప్రత్యేక స్నాతకోత్సవంలో ఆయనకు గౌరవ డాక్టరేటు డిగ్రీనిస్తుంది.

గ్రామీణ ప్రాంతాల సందర్శన

ప్రెసిడెంట్ నాసర్ నేడు రెండు గంటల పాటు రాజస్థాన్ లోని గ్రామీణ ప్రాంతాలలో గడిపి సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని తిలకించారు ఆయన వెంట విమానంలో కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే కూడ వెళ్ళివచ్చారు. నాసర్ కు అక్కడ ఘనస్వాగత మివ్వబడింది. అక్కడొక బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ ఉభయ దేశాల మైత్రి శాశ్వతమైనదని నాసర్ అన్నారు.

.....

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం

నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతను సమావేశమౌతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు శాఖ

టెండర్ ప్రకటన

పబ్లిక్ వర్క్సుశాఖలో నమోదుకాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి మరియు సుప్రసిద్ధ సంస్థలనుండి సీలువేయబడిన టెండర్లు ఈ క్రింద నుదహరించబడిన పనికి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు	కంట్రాక్టు విధము	ప్రథమ ధరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాలము	టెండరు ఫారం ధర
(1)	హైద్రాబాదు నీటి సరఫరాల పునర్నిర్మాణపు పథకము క్రింద: లోగ్గుల కుంటలోని క్రింది మట్టపు భాగమును అభివృద్ధి చేయుట నిమిత్తము- ఆర్. పి. సి హ్యూమ్ పైపులను 22"-18"-16"-14"-12"-10" మరియు 8"ల వ్యాసములు కలవి సరఫరా చేయుటకు మరియు వేయుటకు.	రూ. 2,25,400/-	పీసువర్కు కె 2	రూ. 5,635/-	12 నెలలు	రూ. న.పై. 14-28

(1) టెండర్లు తేది 30-4-1960న మధ్యాహ్నము 3-30 గంటలవరకు తీసుకొనబడును. మరియు అదే రోజున మధ్యాహ్నము 4-00 గంటలకు దిగువ సంతకము చేసిన అధికారిచే విప్పబడును.

(2) టెండరు పత్రములు, షెడ్యూలు రేట్లు స్పెసిఫికేషనులతో సహా కార్యాలయము పనిచేయు సమయములందు తి. 18-4-1960 నుంచి 27-4-1960 (ఈ రెండు దినములుకూడి) వరకు పైన పేర్కొన్న ధరకు అమ్మబడును.

(3) అడాయపు పన్ను పూర్తిగా కట్టినట్లు పథకమును అందజేయగల కంట్రాక్టర్లకే టెండర్లను పై పనికి పంపగల అర్హతకలదు.

(4) పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను.

(5) ఒప్పందము పత్రముపై సంతకముచేసిన తేదినుండి పనిని పై నిర్ణయింపబడిన కాలపరిమితిలో పూర్తి చేయవలెను.

(6) ప్రథమ ధరావతు సొమ్మును కట్టిన చలానుయొక్క రెండవ కాపీని టెండరు పత్రముతోసహా తప్పకుండా జతపర్చి పంపవలెను.

టి. వీర్నాథ్ రాయ్
సూపరింటెండింగు యింజనీరు
పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
హైవేసు శాఖ

టెండరు ప్రకటన

దిగువ నుదహరించబడిన పనులకు సీలువేయబడిన టెండర్లు నమోదుకాబడిన కంట్రాక్టర్ల నుండి మరియు సుప్రసిద్ధసంస్థలనుంచి సూపరింటెండింగు యింజనీరు పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్సు సర్కిల్ హైద్రాబాదుగారిచే 29-4-1960 న సాయంత్రము గం॥ 3-30 వరకు (ఐ. ఎస్. టి) తీసుకొనబడును.

టెండర్లు అదేరోజున సాయంత్రము గం॥ 4-00 లకు (ఐ. ఎస్. టి) తెరువబడును. టెండర్లను పంపువారి ప్రతినిధులు కూడ పాల్గొనుటకు అనుమతి కలదు.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు పద్ధతి	కంట్రాక్టు మొత్తము ఉజ్జాయింపు	ప్రథమ ధరావతు సొమ్ము	టెండరు పత్రముల ధరం అమ్ముకము పన్నుతో సహా	పని పూర్తి చేయు కాలము
(1)	సికింద్రాబాదు నుంచి బొల్లారము వరకు గల రోడ్డును సిమెంటు కాంక్రీటింగ్ పని చేయుటకు మరియు కల్వర్టుల పునర్నిర్మాణమునకు మైలు % నుంచి మైలు 2/0 వరకు మొదటిభాగము	కె 2 పీసు వర్కు	రూ. 2,92,000-00	రూ. 6,550/-	రూ. న.పై. 16. 32	పండ్రెండు నెలలు
(2)	సికింద్రాబాదు నుంచి బొల్లారము వరకు గల రోడ్డును సిమెంటు కాంక్రీటింగ్ పని చేయుటకు మరియు కల్వర్టుల పునర్నిర్మాణమునకు మైలు 2/0 నుంచి మైలు 4/0 వరకు రెండవ భాగము	కె 2 పీసు వర్కు	రూ. 2,58,000-00	రూ. 6,450-00	రూ. న.పై. 16. 32	పండ్రెండు నెలలు
(3)	సికింద్రాబాదు నుంచి బొల్లారము వరకు గల రోడ్డును సిమెంటు కాంక్రీటింగ్ పని చేయుటకు మరియు కల్వర్టుల పునర్నిర్మాణమునకు మైలు 4/0 నుంచి మైలు 7/2 మూడవ భాగము	కె 2 పీసు వర్కు	రూ. 3,70,000-00	రూ. 9,250-00	రూ. న.పై. 19. 88	పండ్రెండు నెలలు

పైపనుల యొక్క టెండరు పత్రములు, కార్యాలయము పనిచేయుకాలములలో తేది 12-4-1960 నుంచి 25-4-1960 వరకు, ఆయాపనుల వెంట వివరింపబడిన ధరలను, ఈ దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయమునందు చెల్లించినచో పొందవచ్చును.

ప్రథమ ధరావతుసొమ్మును, ఎక్జిక్యూటివ్ యింజనీరురోడు డివిజన్, హైద్రాబాదు వారిపేర ఈ క్రింద నుదహరించబడిన పద్ధులను అనుసరించి, ట్రెజరీలో కట్టవలెను.

Major Head: P. deposit aud Advances P. II deposit not bearing interest.
Minor Head: Other deposits on account of departmental and Judicial deposits. Civil deposits Revenue Deposits Earnest money Deposits on behalf of the Executive Engineer P. W. D. Roads Division Hyderabad and the duplicate challan appended to the Tender.

టి. వీర్నాథరాయ్,
సూపరింటెండింగ్ యింజనీరు, పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్,
రెడ్ హిల్స్, హైద్రాబాదు.

సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్

మార్చి 31, 1960

పత్రికాప్రకటన

1955 (11 ఆఫ్ 1956)

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషనుచట్టంలోని 8 వ సెక్షన్ యొక్క 6 వ సబ్ సెక్షన్ (ఎ). మరియు (బి) ప్రకారం సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనరు 1960 మార్చి 30 వ తేదీగల ప్రకటన నం. 36/ఎలక్షన్స్ ద్వారాపైన పేర్కొనబడిన చట్టంక్రింద సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నియోజకవర్గాలలో సీట్లను, సరిహద్దులకు విభజిస్తూ తమ ప్రకటనలోనే పేర్కొన్నారు.

సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ నియోజక వర్గాలను విభజిస్తూ కేటాయించిన సీట్లను, సరిహద్దులను నిర్ణయిస్తూ మునిసిపల్ కమిషనర్ చేసిన ప్రతిపాదనలకు ఎటువంటి ఆక్షేపణలుగాని సలహాలుగాని రానందువల్ల 1960 మార్చి 15 వ తేదీ నాటి నం. 47 గల అసాధారణ గజెట్ లో ప్రకటింపబడిన 1955 (11 ఆఫ్ 1.5) హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టంలోని 8 వ సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (1) ననుసరించి సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషనుకుజరిగే ఎన్నికలకై, సికింద్రాబాద్ మునిసిపల్ ప్రాంతంలో నియోజకవర్గాలను విభజించడానికి కమిషనర్ అధికారం కలిగిఉన్నారు. ప్రతి నియోజకవర్గం విస్తృతపరచడం, ప్రతి నియోజకవర్గంలో సీట్లను కేటాయించడం, ఒక్కొక్క నియోజకవర్గంలో నిమ్నజాతివారికి ఎన్నిసీట్లను రిజర్వుచేసేది కూడా 1960 మార్చి 30 వ తేదీ నాటి అసాధారణ గజెటులో ప్రచురింపబడిన ప్రకటనలో పేర్కొనబడింది. అంతేగాక సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం నోటీసుబోర్డుమీద, మునిసిపల్ డిస్పెన్సరీలోను, మునిసిపల్ కార్పొరేషన్ పబ్లిక్ లైబ్రరీలోను కూడా ఈ వివరాలు ఉంచబడినాయి.

వీటికి సంబంధించిన మిగతా వివరాలన్నీ కూడా 1960 మార్చి 14న తేదీ నాటి నం. 47 అసాధారణ గజెటులో ప్రకటింపబడినాయి.

యం. ధర్మరాజ్ మాధూర్
కమిషనర్
సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్

4 వ సంయుక్త వారం

రవుతూ పిక్చర్సు

నిత్యకల్యాణం పచ్చతోరణం

సమర్పణ, దర్శకత్వం, పద్మశ్రీ పి. పుల్లయ్య

(తెలుగు)

డా॥ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, కె.వి.ఎస్. శర్మ, రమణారెడ్డి, సూర్యకాంతం, సంధ్య, రాజేశ్వరి మొ॥ వారు నటించినది.

రాజేశ్వర్ సికింద్రాబాదు. రహత్ మహల్ ముషీరాబాదు.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు మార్కండేయ - వరంగల్.

(Nima) — ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad (A. P)